RNI-TELTEL/2017/72695

22 ఆగస్టు 2023

# శుభ తెలంగాణ

మంగళవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :168

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.



# జనంలో ఉంటున్నారనే!

## అందుకే సిటింగ్‌లకే సీట్లు ఇస్తున్నాం

- 115 స్థానాలకు అభ్యర్థులను ప్రకటిస్తున్నాం
- ఏడుగురు ఎమ్మెల్యేలను మార్చాల్సి వచ్చింది
- నాలుగు రోజుల్లో మరో నలుగురి పేర్లు వెల్లడి
- ఎన్నికల సమయంలో ఒకరిద్దరు మారొచ్చు
- 95 నుంచి 105 స్థానాల్లో మేమే గెలుస్తాం
- టికెట్‌రాని వారికి ఏదో ఒక సర్దుబాటు చేస్తాం
- పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తే బయటికే
- అక్టోబరు 16న ఎన్నికల మేనిఫెస్టో: కేసీఆర్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** : బీఆర్‌ఎస్ సిటింగ్ ఎమ్మెల్యేలంతా ప్రజల్లో ఉండి పనిచేస్తున్నారని, అందుకే మరోసారి వారికే టికెట్లు ఇస్తున్నామని ఆ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ అన్నారు. 115 అసెంబ్లీ స్థానాలకు తమ పార్టీ అభ్యర్థులను ప్రకటిస్తున్నామని, వీరిలో స్థానిక పరిస్థితులను బట్టి ఏడుగురిని మార్చాల్సి వచ్చిందని తెలిపారు. మరో నాలుగు స్థానాలు నర్సాపూర్, జనగామ, నాంపల్లి, గోషామహల్ పెండింగ్‌లో ఉన్నాయని, వాటికి సంబంధించి అభ్యర్థుల పేర్లను కమిటీ నాలుగు రోజుల్లో వెల్లడిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ స్థానాలకు గాను 115 మంది బీఆర్‌ఎస్ అభ్యర్థుల పేర్లను సోమవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేసీఆర్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మాదిరిగానే మంచి ముహూర్తం చూసుకుని పార్టీ అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తున్నామన్నారు. తాను ప్రస్తుతం ప్రాతినిథ్యం వహిస్తున్న గజ్వేల్‌తోపాటు కామారెడ్డి నియోజకవర్గంలో కూడా పోటీ చేస్తానని ప్రకటించారు. ఎన్నికల సమయంలో ఏవైనా తీవ్ర పరిణామాలు చోటుచేసుకుంటే.. ఒకటి రెండుచోట్ల అభ్యర్థుల మార్పు జరిగే అవకాశం ఉంటుందన్నారు.

వివరాలు 2లో..



## బీఆర్‌ఎస్‌లో అభ్యర్థుల ప్రకటనకు ముందు ధిక్కార స్వరం..

- మెదక్‌లో హరీశ్‌రావు పెత్తనం చేస్తున్నారన్న మైనంపల్లి హనుమంతరావు
- అంతుచూసే వరకు వదలబోనని తీవ్ర వ్యాఖ్యలు
- తనకు, తన కొడుక్కి టికెట్ ఇవ్వకుంటే స్వతంత్రులుగా పోటీ చేస్తామని ప్రకటన

వివరాలు 2లో..

# అభివృద్ధి, సంక్షేమంలో మాది ప్రజాప్రభుత్వం

## ఏపీ ఎన్జీవో మహాసభలో సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి

- ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఉద్యోగులు వారధులు
- మీ సంతోషం, మీ భవిష్యత్తు మన ప్రభుత్వ బాధ్యత
- ఎప్పుడూ నిజాయితీ కమిట్‌మెంట్‌తోనే అడుగులు వేశాం
- గత ప్రభుత్వం ఎన్నికలకు 6 నెలల ముందు ఉద్యోగులను మభ్యపెట్టింది
- అన్ని వర్గాల ఉద్యోగులకు జీతాలు పెంచింది మనమే
- పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 ఏళ్లకు పెంచాం
- కోవిడ్ టైంలో రెవెన్యూ తగ్గినా డీబీటీని అమలు చేశాం
- 10వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేశాం
- హెల్త్ విభాగంలో మహిళా ఉద్యోగులకూ 5 రోజుల క్యాజువల్ లీవ్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** అభివృద్ధి, సంక్షేమంలో మాది ప్రజాప్రభుత్వమని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు.మీ సంతోషం, మీ భవిష్యత్తు మన ప్రభుత్వ బాధ్యత అన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏపీఎన్జీవో అసోసియేషన్ (ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం) 21 వ రాష్ట్ర మహా సభలకు సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి హాజరయ్యారు.

ఏపీ ఎన్జీవోల సంఘం 21వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల సందర్భంగా సంఘంలో సభ్యులందరికీ, ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికీ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులందరికీ నా అభినందనలు, శుభాకాంక్షలు. సంక్షేమాన్ని అందించడంలో, అభివృద్ధిని పంచిపెట్టడంలో, సేవా ఫలాలను ప్రజలదాకా తీసుకువెళ్లడంతో ప్రజా ప్రభుత్వానికి,

వివరాలు 2లో..

# రెండు చోట్లా కేసీఆర్ ఓటమి ఖాయం


- అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే
- కామారెడ్డిలో కేసీఆర్ పనిపడతాం
- కార్మేడ్లను కరివేపాకులా తీసేశారు
- శ్రీకాంతాచారి తల్లిని అవమానించారు
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ పోటీ చేసే రెండు సీట్లలోనూ ఆయన ఓటమి ఖాయమని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన గొంతులో ఓటమి భయం స్పష్టంగా కనిపించిందన్నారు. సిటింగ్ ఎమ్మెల్యేలందరికీ సీట్లు ఇవ్వకపోవడం, కేసీఆర్ కూడా రెండు చోట్లా పోటీ చేస్తుండడం ఆ పార్టీ ఓటమి పాలవుతుందనడానికి సంకేతమన్నారు. కేసీఆర్ గజ్వేల్ నుంచే పోటీ చేయాలని, సిటింగ్ ఎమ్మెల్యేలందరికీ టిక్కెట్లు ఇవ్వాలని తాను విసిరిన సవాల్‌ను ఆయన స్వీకరించలేదని, ఆయన కామారెడ్డిలోనూ పోటీ చేస్తూ సిట్టింగ్‌లనూ మార్చారన్నారు. తద్వారా ఓటమిని ఒప్పుకున్నారన్నారు. సీఎం కేసీఆర్ వామపక్షాలను కరివేపాకులా తీసిపారేశారని వ్యాఖ్యానించారు. గాంధీ భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ కామారెడ్డికి పారిపోతున్నారని తాను మొదట్నుంచీ చెబుతున్నానన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థుల జాబితా చూస్తే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమైందన్నారు. రాష్ట్రంలో 2/3 మెజారిటీతో కాంగ్రెస్ అధికారంలోకి రానుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ పారిపోవాలనుకుంటే సిద్దిపేట, సిరిసిల్ల నియోజకవర్గాలు ఉన్నాయని, కానీ ఒక మైనారిటీ నేత ఉన్న కామారెడ్డికి వెళ్లడం మైనారిటీలను అవమానించడమేనన్నారు. మాజీ మంత్రి, కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే షబ్బీర్ అలీ తెలంగాణ ప్రజలకు ఎనలేని సేవ చేశారని ఈ సందర్భంగా కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ అంతా షబ్బీర్ అలీకి అండగా ఉంటుందని, కామారెడ్డిలో కేసీఆర్ పనిపడతామన్నారు. సూర్యాపేట సభలోనూ

వివరాలు 6లో..

# హాయ్ బడ్డీ.. వెల్‌కమ్!




- ల్యాండర్‌ను పలకరించిన చంద్రయాన్-2 ఆర్బిటర్
- విక్రమ్ ల్యాండర్‌తో అనుసంధానించిన ఇస్రో
- జాబిల్లికి అవతలి వైపు ఫొటోలు పంపిన ల్యాండర్
- సాఫ్ట్ ల్యాండింగ్ ప్రాంతం కోసం అన్వేషణ
- చంద్రుని దక్షిణ ధ్రువంపై రేపే ల్యాండింగ్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఎప్పుడో నాలుగేళ్ల క్రితం ఇస్రో( ప్రయోగిం చిన చంద్రయాన్-2( లోని ఆర్బిటర్.. తాజాగా చంద్రయా న్-3తో టచ్‌లోకి వచ్చింది. అప్పట్లో చంద్రయాన్-2 విఫలమైనా

వివరాలు 2లో..

# తెలంగాణలో 3.06 కోట్ల మంది ఓటర్లు

- తెలంగాణలో 3,06,42,333 కోట్ల ఓటర్లు ఉన్నట్లు తెలిపిన ఎన్నికల సంఘం
- 1.53 కోట్ల మంది పురుషులు, 1.52 కోట్ల మంది మహిళా ఓటర్లు
- హైదరాబాద్‌లో చార్మినార్‌లో అత్యల్పంగా 2.16 లక్షల ఓటర్లు




వివరాలు 2లో..

# అభివృద్ధి, సంక్షేమంలో మాది ప్రజాప్రభుత్వం

- మొదటి పేజి తరువాయి

ఉందని ఈ సందర్భంగా సగర్వంగా, సవినయంగా తెలియజేస్తున్నాను.

ఉద్యోగులకు సంబంధించి ఎంత మిన్నగా మనందరి ప్రభుత్వం ప్రవర్తిస్తోందో చెప్పడానికి కొన్ని విషయాలు ప్రస్తావిస్తాను.

2019లో మనం అధికారంలోకి వచ్చాం. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పరిస్థితులు మీ అందరికీ తెలిసిందే.

ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థ మీద ఉన్న ఒత్తిడిని తగ్గిస్తూ సేవలను గ్రామ స్థాయిలోనే అందుబాటులోకి తీసుకువస్తూ..అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు నెలల్లోనే ప్రభుత్వ ఉద్యోగాల విషయంలో ఎంతగా కమిట్‌మెంట్ చూపించామంటే..ఏకంగా 1.30 లక్షల ప్రభుత్వ శాశ్వత ఉద్యోగాలను ఈ రోజు ప్రతి గ్రామంలోనూ, ప్రతి మున్సిపాలిటీ వార్డులోనూ రిక్రూట్ చేసింది మీ అందరికీ తెలుసు.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం అసాధ్యమని చెప్పారు. వారి వల్ల ఎన్నో సమస్యలు వస్తాయని, వారిని వదిలేయమని ఎంతో మంది%శ్రీ%ప్పారు. ఆర్టీసీ ఉద్యోగులపై మమకారంతో ఎక్కడా తప్పు చేయలేదు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం మీరందరూ చూశారు. నిజాయితీతో, కమిట్‌మెంట్‌తో అడుగులు వేశాం.పదవీ విరమణ వయసు 60 ఏళ్ల నుంచి 62 ఏళ్లకు పెంచిన ప్రభుత్వం మనదే అని చెప్పడానికి సంతోషపడుతున్నాను.

గత ప్రభుత్వహయాంలో అతి తక్కువ జీతాలకు పని చేస్తున్న ఉద్యోగులను కేవలం ఎన్నికల ఆరు నెలల ముందు వరకు కనీసం ఒక్క రూపాయి కూడా జీతం పెరగని ఈ వర్గాలకు, దయనీయస్థితిలో ఉన్న ఉద్యోగులకు జీతాలు పెంచాం.

గత ప్రభుత్వం నాలుగున్నర ఏళ్ల వరకు జీతాలు పెంచలేదు. ఓట్ల కోసం ఆరు నెలల ముందు దుర్బుద్ధితో జీతాలు పెంచారు. మన ం అధికారంలోకి వచ్చిన వెంటనే పెంచిన ఆ జీతాలను మరింతగా పెంచి ఇస్తున్నాం. అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు, వీఏవోలు, మెప్మా రిసోర్స్‌పర్సన్, శానిటేషన్ వర్కర్లు, గిరిజన కమ్యూనిటీ వర్కర్లు, హోం గార్డులు, మధ్యాహ్నం భోజనం వండే ఆయాలు, ఇలా అందరి జీతాలు మనమే మనసు పెట్టి పెంచి ఇస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో 1100 కోట్లు ఉండే జీతాలు మన హయాంలో రూ.3300 కోట్లకు పెరిగింది. చిరునవ్వుతోనే అందరికీ మంచి చేస్తున్నాం.

కోవిడ్ సమయంలో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఎస్‌వోఆర్‌లు తగ్గినా కూడా, కోవిడ్ ఖర్చులు భారీగా పెరిగినా కూడా రాష్ట్రంలోని నిరుపేదలను బతికించేందుకు, రెక్కాడితే గానీ డొక్కాడని మన రాష్ట్ర ప్రజలను ఎంతగా డీబీటీ ద్వారా ఆదుకున్నామో మీకు తెలుసు. దేశానికే ఆదర్శంగా నిలబడేలా ఉద్యోగస్తుల మీద ప్రజలకు గౌరవం పెరిగేలా లంచాలకు, వివక్షకు తావు లేకుండా డీబీటీ ద్వారా సంక్షేమ ఫలాలు అందించాం.

ఇవన్నీ కూడా నా స్థాయిలో జరిగినా కూడా ఈ రోజు ప్రజలు సంతోషంగా ఉన్నారు. ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వుతో ఉన్నారంటే దానికి కారణం మీరే.

మానవ చరిత్రలో ఊహించని గడ్డు కాలం వస్తే..అందరం కూడా సమష్టిగా ఎదుర్కొన్నాం. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రజలను ఒదిలేయలేదు. ఉద్యోగుల పట్ల మానవత్వం సడలలేదు.

గత ప్రభుత్వం పట్టించుకోకుండా వదిలేసిన ఆర్టీసీ కారుణ్య నియామకాలు, 10 వేల కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేశాం. ఏపీ వైద్య విధాన పరిషత్‌లో ఉన్న 14,615 మందిని సొసైటీ పరిధిలో నుంచి ప్రభుత్వంలోకి తీసుకున్నాం. జిల్లా కేంద్రాలన్నింటిలో కూడా 16 శాతం హెచ్‌ఆర్ ఇచ్చే విషయం, నష్టాల్లో ఉన్న ఆర్టీసీని బతికించడం, కార్మికులకు తోడుగా నిలిచాం.

అక్షరాల 55 వేల మంది ఆర్టీసీ కార్మికులను రెగ్యులర్ చేశాం. 1998%--%2008 నాటి డీఎస్సీ అభ్యర్థులను కూడా న్యాయం చేస్తూ ఉద్యోగాలు ఇచ్చాం. భాషాపండితులను స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్, ఎంఈవోల నియామకాలు, ఎంపీడీవోలకు పదోన్నతులు ఇచ్చాం.

గత ప్రభుత్వం మాదిరిగా మన ప్రభుత్వం ఎవరికి కూడా అన్యాయం చేయలేదు. ప్రతి సమస్యను పరిష్కరించాలి. ఉద్యోగుల ముఖాల్లో చిరునవ్వులు చూడాలనే తపన, తాపత్రయంతో చిత్తశుద్ధితో వారిసమస్యలను పరిష్కరిస్తూ ఉద్యోగులకు తోడుగా నిలబడ్డాను.

కాంట్రాక్ట్ ఉద్యోగులకు మినిమమ్ టైమ్ స్కేల్ ఇచ్చింది మనందరి ప్రభుత్వమే అని గర్వంగా చెబుతున్నాను. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేసే విషయంలోనూ, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను అప్కాస్ కిందకు తీసుకువచ్చి, దళారులు లేకుండా ఆ ఉద్యోగులందరికీ నెల మొదటి వారంలోనే జీతాలు ఇస్తున్నాం.

ఇలా కుదిరినంతగా ప్రతి ఒక్కరికీ అండగా నిలబడ్డానని చెప్పడానికి గర్వపడుతున్నాను.

ప్రభుత్వ ఉద్యోగుల మీద, ప్రభుత్వ ఉద్యోగాల మీద మమకారం, ప్రేమ ఉన్న ప్రభుత్వం కాబట్టే ప్రభుత్వ ఉద్యోగుల వ్యవస్థలను విస్తరించాను.

మీ అందరిని చిన్న ప్రశ్న అడుగుతున్నాను. పని ఒత్తిడికి సంబంధించి, పనులు అయ్యే విషయాలకు సంబంధించి చిన్న ప్రశ్న అడుగుతున్నాను. మీరే చూడండి. గతంలో ప్రతి గ్రామంలో ఎంత మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉండేవారు. ఎన్ని ప్రభుత్వ కార్యాలయాలు గతంలో ఉండేవి. మరి ఇప్పుడు ఎంత మంది ప్రతి గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. ఎన్ని కార్యాలయాలు గ్రామ స్థాయిలో ఉన్నాయి.

గ్రామ వార్డు సచివాలయాలు, ఆర్‌బీకేలు, విలేజ్ క్లీనిక్స్, కడుతున్న డిజిటల్ లైబ్రరీలు, నిర్వీర్యమై మూత పడే పరిస్థితుల నుంచి నాడు%--%నేడుతో కార్పొరేట్ స్కూళ్లతో పోటీగా గ్రామ స్థాయిలోనే ప్రభుత్వ బడులు. ఈ వ్యవస్థలు అన్నీ కూడా ప్రభుత్వ ఉద్యోగుల వ్యవస్థలే. ఇవన్నీ కూడా విస్తరించింది ఈ నాలుగేళ్ల కాలంలోనే. ఇవన్నీ బాగుంటేనే ప్రజలు బాగుంటారు. ఇవన్నీ బాగుంటేనే ఉద్యోగస్తులు కూడా బాగుంటారు.

ఇవేవి బాగలేకపోతే ఆ తరువాత ప్రజలు గవర్నమెంట్ బడికి రారు. టీచర్లు నిర్వీర్యం అవుతాయి. చంద్రబాబు లాంటి వ్యక్తులు ఈ బడులను తీసేస్తారు. గవర్నమెంట్ ఆసుపత్రులు నిర్వీర్యం అవుతాయి. పేషేంట్లు రావడం మానేస్తారు. దీంతో డాక్టర్లు, నర్సులను పీకేస్తారు.

ఆర్టీసీని బాగా నడపలేకపోతే ప్రజలు రావడం లేదు కదా, ప్రైవేట్ బస్సులు ఎక్కుతున్నారని ఆర్టీసీని కూడా మూసేస్తారు. ఇవన్నీ బాగుంటేనే ప్రజలు, ఉద్యోగులు ఇద్దరూ కూడా బాగుంటారు.

13 జిల్లాలు 26 జిల్లాలు కావడంతో విస్తరించిన ఉద్యోగుల వ్యవస్థ ఎంత భారీగా ఉందో చూడండి. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వ యంత్రాంగం ఎలా విస్తరించిందో మీ అందరికీ కూడా తెలుసు.

గతంలో పెద్ద జిల్లాకు ఒక చిన్న కలెక్టర్ ఉండేవారు. ఈ రోజు అదే జిల్లాకు ఇద్దరు కలెక్టర్లు ఉన్నారు. ఇద్దరు ఎస్పీలు, సబ్ కలెక్టర్లు, గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఉన్నారు. ఈ స్థాయిలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవలందిస్తున్నారు. ఉత్సాహంగా అడుగులు వేస్తున్న పరిస్థితిగతంలో ఎప్పుడూ జరగలేదు.

అనేక సంవత్సరాలుగా పరిష్కారం చూపకుండా, ఇవాళ నేను ప్రస్తావించే ఈ అంశం కూడా..అనేక సంవత్సరాలుగా పరిష్కారం చూపకుండా గత ప్రభుత్వాలు గాలికి వదిలేశారు. అప్పటికప్పుడు మాటలు చెప్పి తరువాత వదిలేశారు.

గాలికి వదిలేసిన సీపీఎస్ సమస్యను పరిష్కరించేందుకు ఎంతో మనసు పెట్టి, ఎంతో నిజాయితీగా అడుగులు ముందుకు వేశాం. పరిష్కారం చూపాలనే చిత్తశుద్ధితో అనేక సమావేశాలు, అనేక ఆలోచనలు చేశాం. ఎంతో అధ్యాయనం తరువాత మొట్ట మొదటిసారిగా ఒక పరిష్కారం చూపాలని ఆలోచన చేశాం.

చివరికి విదేశాల్లో అమలవుతున్న వివిధ పెన్షన్ స్కీమ్‌లను కూడా ఆ్యధ్యాయనం చేసిన తరువాత చివరకు దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా అమలు చేయగలిగిన ఎంప్లాయి ఫ్రెండ్లీ గ్యారంటీ పెన్షన్ స్కీమ్‌ను తీసుకునిరావడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈ రోజు ప్రభుత్వం మీద అసాధ్యమైన బరువు పడకుండా, ప్రభుత్వాలు భారం ఎక్కువై భవిష్యత్‌లో చేతులు ఎత్తేసే పరిస్థితి రాకుండా, అదే సమయంలో ఉద్యోగులు రిటైర్డ్‌మెంట్ అయినతరువాత చిరునవ్వుతో బతికేలా, వారికి న్యాయం జరిగేలా ఏకంగా చట్టాన్ని ఆర్డినెన్స్‌కు కూడా పంపించాం. జీపీఎస్ స్కీమ్‌ను తీసుకువచ్చాం. ఆలోచన చేయండి.

మాట తప్పే ఉద్దేశమే ఉంటే..మొత్తంగా ఇది అమలు చేయలేమని చెప్పి ఊరుకునేవాళ్లం. కానీ మంచి చేయాలి, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలనే తపన, తాపత్రయంతో బహుశ ఈ విషయంలో నేను గడిపినంత సమయం చాలా తక్కువ విషయాల్లో టైం ఇచ్చాను. అంత ఎక్కువగా మీకు మంచి జరగాలని అడుగులు వేశాను. ఒక మంచి సొల్యూషన్ ఇవ్వగలిగాను.

ఈ రోజు ఒక్కటైతే చెప్పగలను..ఈ పెన్షన్ స్కీమ్ రాబోయే రోజుల్లో దేశమే మన రాష్ట్రానికి వచ్చి కాపీ కొట్టి అమలు చేస్తుందని చెబుతున్నాను. ఉద్యోగస్తులు రిటైర్డు అయిన తరువాత వారికి మంచి జరగాలని తీసుకువచ్చిన స్కీమ్.

అదే సమయంలో ప్రభుత్వాల మీద మరి ఎక్కువ భారమై ఆ ప్రభుత్వాలు చేతులెత్తేసే పరిస్థితి రాకుండా మంచి స్కీమ్. ఈ స్కీమ్ దేశానికే ఆదర్శమవుతుంది.

స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి 2019 నాటి వరకు రాష్ట్రంలో 3.97 లక్షల మంది, 2019 నుంచి మనం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలోనే ఏకంగా 2,06,630 మందిని ఉద్యోగాల నియామ కాల ద్వారా శాశ్వత ఉద్యోగులను నియమించాం. మన ప్రభుత్వం లో ఈ రోజు మరో రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చాం.

గ్రామ స్థాయిలోనే సేవలందించేందుకు అక్షరాల 1.35 లక్షల మంది మన పిల్లలు కనిపిస్తారు. 53,126 మందిని మన హెల్త్ సెక్టార్‌లో నియమించాం.

నష్టాల ఊబిలో నుంచి ఆర్టీసీని, తద్వారా అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులను కాపాడే కార్యక్రమంలో భాగంగా మరో 53 వేల మందిని రెగ్యులరైజ్ చేశాం.

గత ప్రభుత్వంలో విసికిపోయిన కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేశాం. కేబినెట్లో అనుకున్నాం. 2014 జూన్‌కు ముందు ఐదేళ్లు ఇస్తే సరిపోతుంది అనుకున్నాం. కానీ జిల్లాల్లో తిరగడం మొదలుపెట్టగానే మీరు వచ్చి అన్నా..మాకు ఇబ్బందులు ఉన్నాయి. 2014 వరకు తీసుకోండి మేమంతా బాగుపడుతామని కాంట్రాక్ట్ ఉద్యోగులు ప్రతి జిల్లాలోనూ అడిగారు. అప్పుడు ఆలోచన చేస్తానని మాటిచ్చాను. అధికారంలోకి వచ్చిన తరువాత ఆలోచన చేసి ఇంతగా తాపత్రయపడి మళ్లీ క్యాబినెట్‌లో పెట్టి అందరికీ న్యాయం చేశాను.

ఇవన్నీ కూడా మనసు పెట్టి, మీకు కూడా మంచి జరగాలని, మీ ముఖంలో చిరునవ్వులు చూడాలని తపన, తాపత్రయంతో అడుగులు ముందుకు వేశాను.

మెటర్నిటి అడాప్షన్ బెనిఫిట్స్ కూడా విస్తరించాను. అబ్కాస్ ఏర్పాటు ద్వారా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు మేలు చేశాం. 1వ తారీఖున వారికి జీతాలు ఇస్తున్నాం. లక్ష మంది చిరునవ్వులకు మంచి చేస్తున్నాను.

ఎన్జీవోలు, ప్రభుత్వ ఉద్యోగులందరూ కూడా నిశ్చితంగా ఉద్యోగాలు చేసుకునేందుకు కావాల్సిన వాతావరణం కల్పించడంలో గతంలో ఎప్పుడూ జరగని విధంగా మన స్ఫూర్తిగా అడుగులు ముందుకు వేస్తున్నాను.

ప్రభుత్వ ఉద్యోగాల్లో రిక్రూట్‌మెంట్‌లో కొత్త రికార్డు నెలకొల్పింది మనందరి ప్రభుత్వం అయితే గత పాలకులు సహకార రంగాన్ని మూసివేశారు. ఇవ్వాల్సిన బెనిఫిట్స్ ఇవ్వకుండా ఉద్యోగులను ఇంటికి పంపించారు. గత ప్రభుత్వానికి అడ్డగోలు రికార్డు, మన ప్రభుత్వానికి, గత ప్రభుత్వానికి తేడా గమనించండి.

చంద్రబాబు సొంతంగా రాసిన మనసులో మాట పుస్తకాన్ని గమనించండి. ఇదే పెద్ద మనిషి ఉద్యోగుల గురించి ఏం రాశారో తెలుసా? చంద్రబాబు అన్న మాటలు ..రాష్ట్రంలోని ఉద్యోగుల గురించి ఒక్కమాటలో చెప్పాలంటే 1.09,006 మంది ఉద్యోగులు అదనంగా ఉన్నారని 40.67 శాతం అదనంగా ఉన్నారని అప్పట్లో చంద్రబాబు తేల్చారు. ప్రస్తుత శాశ్వత ఉద్యోగాల కాలపరిమితులకు ప్రత్యామ్నాయాలు పరిశీలించాలని రాసుకున్నారు.

సాంఘీక సంక్షేమ ఉద్యోగులను నియమించడం చంద్రబాబు మానేశారు. ప్రభుత్వ ఉద్యోగాలు కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించుకోవాలని రాశారు. ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా స్తంభింపజేయాలని చంద్రబాబు తన మనసులో మాట పుస్తకంలో రాసుకున్నారు.

ఉద్యోగుల మీద చంద్రబాబు రాసుకున్న పుస్తకంలో ఏమన్నారంటే..అవినీతి గురించి ప్రజల అభిప్రాయాన్ని సేకరించినప్పుడు ఏపీ విద్యుత్ సంస్థ ఉద్యోగుల్లో 66 శాతం, పౌరసరఫరాల సంస్థల్లో 65 శాతం, రెవెన్యూలో 64, పోలీసు శాఖలో 62 శాతం, స్థానిక సంస్థల్లో 60 శాతం అవినీతిపరులని చంద్రబాబు తన పుస్తకంలో రాసుకున్నారు. ఇదే ప్రజాభిప్రాయం అంటూ తన బుక్‌లో ప్రస్తావించారు. ఆశ్చర్యమనిపించింది. చంద్రబాబు ఎవరిని అడిగారు. ఏ మనిషిని అడిగారని ఆశ్చర్యమనిపించింది.

ఏసీబీ రైడ్‌లో పట్టుబడితే ఆయన అవినీతిపరుడు అని లెక్కలు కడితే బాగుంటుంది. చంద్రబాబు తనంతట తానే లెక్కలు కట్టి అవినీతిపరులు అని ప్రస్తావించడం ఎంతవరకు కరెక్ట్. ఇలాంటి మనిషి మీకు మంచి చేయగలడా? ఇలాంటి వ్యక్తి కాబట్టే 2014 నుంచి 2019 వరకు ఉద్దేశపూర్వకంగాతానే శాశ్వత ఉద్యోగాలను తగ్గించారు.

ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. ఆయన హయాంలో ఆర్టీసీ, గవర్నమెంట్ ఆసుపత్రులు, స్కూళ్ల పరిస్థితి ఏంటో ఆలోచన చేయండి.గ్రామ స్థాయిలో పాలనకు జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేశారు. లంచాలు తీసుకుని జన్మభూమి కమిటీలతో సంక్షేమ పథకాలు అందించారు.

# హాయ్ బడ్డీ.. వెల్‌కమ్!

- మొదటి పేజి తరువాయి

ఇప్పటికీ చంద్ర కక్ష్యలోనే తిరుగుతున్న ఆర్బిటర్.. (ప్రధాన్) చంద్రుడి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ కోసం అన్వేషణ సాగిస్తున్న విక్రమ్ ల్యాండర్(%ఎఆనెథ్రుఎ ఌఅనవతీ%)కు "వెల్‌కమ్ బడ్డీ" అంటూ స్వాగతం పలికింది. ప్రస్తుతం చంద్ర కక్ష్యలో ఉన్న ఈ రెండింటినీ ఇస్రో శాస్త్రవేత్తలు అనుసంధానించారు. దీంతో ఆర్బిటర్.. సోమవారం ల్యాండర్‌కు స్వాగత సందేశం పంపింది.

మరోవైపు జాబిల్లిపై కాలుపెట్టే చారిత్రక ఘట్టం కోసం శరవేగంగా అడుగులు వేస్తున్న చంద్రయాన్-3లోని విక్రమ్ ల్యాండర్(%ఎఆనెథ్రుఎ ఌఅనవతీ%) దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్‌కు అనువైన ప్రదేశం కోసం అన్వేషణ సాగిస్తోంది. ఈ క్రమంలోనే భూమివైపు నుంచి మనకు ఎప్పుడూ కనిపించని చంద్రుని అవతలివైపు (దక్షిణ ధ్రువ ప్రాంతం) ఫొటోలను తన కెమెరాలో బంధించి పంపించింది. ఆ ఫొటోలను ఇస్రో సోమవారం ట్విటర్‌లో షేర్ చేసింది. విక్రమ్‌కు అమర్చిన ల్యాండర్ హజార్డ్ డిటెక్షన్ అండ్ అవైడెన్స్ కెమెరా (ఎల్‌హెచ్‌డీఏసీ) ఈ ఫొటోలు తీసింది. దక్షిణ ధ్రువం ప్రాంతంలో బండరాళ్లు, లోతైన కందకాలు లేని ప్రదేశం కోసం అన్వేషించే క్రమంలో ఈ నెల 19న ల్యాండర్ ఈ ఫొటోలు తీసినట్లు ఇస్రో వెల్లడించింది. తాజా ఫొటోల్లోనూ జాబిల్లి ఉపరితలంపై అనేక బిలాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

### ల్యాండర్ విఫలమయ్యే సమస్యే లేదు

చంద్రయాన్-3 ద్వారా చంద్రుడిపైకి పంపిన విక్రమ్ ల్యాండర్‌లో అంతర్నిర్మిత "సాల్వేజ్ మోడ్" ఉందని, ఇది ఎలాంటి తప్పు జరిగినా సరే ల్యాండర్ సేఫ్ ల్యాండింగ్‌కు సహకరిస్తుందని బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్) ఏరోస్పేస్ శాస్త్రవేత్త ప్రొఫెసర్ రాధాకాంత్ పాధి అన్నారు. చంద్రయాన్-2లో ల్యాండర్ వేగాన్ని నియంత్రించకపోవడంతో అది విఫలమైందని, అల్గోరిథం వైఫల్యం కారణంగా ఇది జరిగిందని చెప్పారు. అయితే చంద్రయాన్-3లో ఆ లోపాన్ని సరిదిద్దారని, విక్రమ్ ల్యాండర్ కాళ్లను మరింత ధృఢంగా రూపొందించారని పేర్కొన్నారు. రష్యాకు చెందిన లూనా-25 వైఫల్యం చంద్రయాన్-3పై ఎలాంటి ప్రభావం చూపబోదని ఇస్రో మాజీ చైర్మన్లు కె శివన్, మాధవన్ నాయర్ అన్నారు. రష్యా ఇటీవల ప్రయోగించిన లూనా-25లోని ల్యాండర్ సోమవారం చంద్రుని ఉపరితలంపై దిగాల్సి ఉండగా.. ఈ నెల 19న అది చంద్రునిపై క్రాష్ ల్యాండ్ అయింది.

### చంద్రయాన్ 3పై ప్రకాశ్ రాజ్ ఎద్దేవా

చంద్రయాన్-3(%జష్త్రుఅనతీుఋుఅ%-3) ప్రయోగాన్ని వెక్కిరిస్తున్నట్లుగా నటుడు ప్రకాశ్ రాజ్(%ూతీుఓుంష్ట్ర =ుయ%) ఆదివారం చేసిన ఓ ట్వీట్ ప్రస్తుతం నెట్టింట కలకలం రేపుతోంది. ఒక టీ అమ్మే వ్యక్తి ఉన్న కార్టూన్‌ను ట్వీట్ చేసిన ప్రకాశ్, చంద్రయాన్ విక్రమ్ ల్యాండర్ నుంచి ఇప్పుడే అందిన తొలి వీక్షణ అంటూ ఆ చిత్రానికి వ్యాఖ్యానించారు. కార్టూన్‌లో ఉన్నది ఫలానా అని ఆయన చెప్పకపోయినప్పటికీ.. ఇస్రో మాజీ చీఫ్ కే శివన్‌ను పోలి ఉన్న చిత్రాన్ని ప్రకాశ్ ట్వీట్ చేశారంటూ నెటిజన్లు మండిపడుతున్నారు. ఇస్రోను రాజకీయాలకు అతీతంగా చూడాలంటూ ఒకరు హితవు పలకగా, చంద్రయాన్-3ని చేపట్టింది ఇస్రో తప్ప బీజేపీ కాదని, ఆ విషయాన్ని ప్రకాశ్‌రాజ్ గుర్తుంచుకోవాలని ఇంకో నెటిజన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికార ప్రతినిధి అభిషేక్ సింఘ్వీ సైతం ప్రకాశ్ రాజ్ ట్వీట్‌ను ఖండించారు. ఇస్రో విజయం భారత విజయం అంటూ ట్వీట్‌లో పేర్కొన్నారు. కాగా.. తన ట్వీట్ కేవలం ఒక పాత ట్వీట్‌ను ఉద్దేశించి హాస్యానికి చేశానని ప్రకాశ్ రాజ్ సోమవారం మరో ట్వీట్‌లో వివరణ ఇచ్చారు.

బీఆర్‌ఎస్‌లో అభ్యర్థుల ప్రకటనకు

# ముందు ధిక్కార స్వరం..

హైదరాబాద్ :తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయబోయే బీఆర్‌ఎస్ అభ్యర్థుల జాబితాను ఈ రోజు సీఎం కేసీఆర్ ప్రకటిస్తారని ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో మంత్రి హరీశ్ రావుపై మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మెదక్‌లో హరీశ్‌రావు పెత్తనం చేస్తున్నారని, ఆయన అంతుచూసే వరకు వదలబోనని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

ఈ రోజు తిరుమల శ్రీవారిని దర్శించుకున్న తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో హరీశ్‌రావును అడ్రస్ లేకుండా చేస్తానని హెచ్చరించారు. తన కుమారుడికి మెదక్ టికెట్ ఇస్తేనే.. తాను పోటీ చేస్తానని స్పష్టం చేశారు.

%తన కుమారుడిని మెదక్ ఎమ్మెల్యే చేయడమే తన లక్ష్యమని మైనంపల్లి హనుమంతరావు చెప్పారు. మెదక్, మల్కాజ్‌గిరి టికెట్లు ఇస్తేనే.. తాము బీఆర్‌ఎస్ తరఫున పోటీ చేస్తామని తేల్చిచెప్పారు. ఇద్దరికీ టికెట్ ఇవ్వకుంటే స్వతంత్రులుగా పోటీ చేస్తామని ఆయన ప్రకటించారు.

# అభివృద్ధి, సంక్షేమంలో మాది ప్రజాప్రభుత్వం

- మొదటి పేజి తరువాయి

ప్రజలకు మధ్య వారధులు ఉద్యోగులు.

ఈ రోజు నిర్ణయాలు తీసుకునేది, పాలసీలు తీసుకువచ్చేది, రాజకీయ వ్యవస్థ, ముఖ్యమంత్రి. కానీ, అమలు చేసేది ప్రజలకు కావాల్సిన ప్రతి పౌరసేవలను కూడా ప్రజలకు అందించేది మాత్రం మీ భుజస్కందాల మీదే జరుగుతోంది.కాబట్టి మీ అందరికీ కూడా ఈ సందర్భంగా మరొక్కసారి భరోసా ఇస్తున్నాను. మీ సంతోషం, మీ భవిష్యత్ కూడా మన ప్రభుత్వ ప్రధాన్యతలే అని, అది నా బాధ్యత అని ఈ సందర్భంగా భరోసా ఇస్తున్నాను.ఈ రోజు ప్రభుత్వం అనే కుటుంబంలో కీలక సభ్యులైన మీ అందరి పట్ల అభిమానాన్ని, గౌరవాన్ని, ప్రేమను, మరి ముఖ్యంగా నిజాయితీని చాటే విషయంలో ఇంతకుముందు ఉన్న ఏ ప్రభుత్వంతో పోల్చిన కూడా మన ప్రభుత్వం అంతకన్నా మిన్నగా మీ అందరి పట్ల సానుకూలంగా

# తెలంగాణలో 3.06 కోట్ల మంది ఓటర్లు

తెలంగాణలో మొత్తం ఓటర్ల సంఖ్య 3.06 కోట్లకు చేరుకున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. రెండో ప్రత్యేక సవరణకు సంబంధించి ఓటర్ల డ్రాఫ్ట్ జాబితాను సోమవారం ప్రకటించింది. రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,06,42,333గా ఉందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు. ఇందులో 1.53 కోట్ల మంది పురుషులు, 1.52 కోట్ల మంది మహిళలు, ఇతరులు 2,133 మంది ఉన్నారు.

రాష్ట్రంలో 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 35,356 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. 2,742 మంది ఎన్నారైలు, సర్వీస్ ఓటర్లు 15వేలకు పైగా ఉన్నారు.

18 నుండి 19 ఏళ్ల వయస్సు మధ్య ఉన్నవారు 4,76,597 మంది ఉన్నారు. జనవరిలో ప్రకటించిన ఓటరు జాబితా ప్రకారం ఓటర్ల సంఖ్య 2.99 కోట్లు. ఆ తర్వాత 8 లక్షలకు పైగా ఓటర్లు నమోదు చేసుకున్నారు. కోటి మందికి పైగా తొలగించారు.

ముసాయిదాపై సెప్టెంబర్ 19న అభ్యంతరాలు, వినతులు సమర్పించవచ్చునని సీఈవో తెలిపారు. అర్హత ఉండి, ఓటు హక్కు లేనివారు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కాగా, అక్టోబరు 4న ఓటర్ల తుది జాబితా వెలువరించనున్నారు.

హైదరాబాద్‌లో 40 లక్షల మంది ఓటర్లు ఉన్నట్లు సీఈవో తెలిపారు. అత్యధికంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 3.56 లక్షలు, అత్యల్పంగా చార్మినార్‌లో 2.16 లక్షల మంది ఓటర్లు ఉన్నారు.

# జనంలో ఉంటున్నారనే!

- మొదటి పేజి తరువాయి

అలాంటి పరిస్థితి రాకుండా అభ్యర్థులు కృషి చేయాలని సూచించారు. మూడోసారి అధికారంలోకి వచ్చేది బీఆర్‌ఎస్సేనని, ఈసారి ఎన్నికల్లో 95 నుంచి 105 అసెంబ్లీ స్థానాల్లో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థుల పేర్లను వెల్లడించిన క్షణం నుంచే ఎన్నికల ప్రచారం మొదలైందని ప్రకటించారు.

### టికెట్లు రాలేదని చిన్నబుచ్చుకోవద్దు..

సిటింగ్‌లకు సీట్లు దక్కని స్థానాల్లో.. వేములవాడకు చెన్నమనేని రమేశ్ స్థానంలో చెల్మెడ లక్ష్మీనర్సింహారావుకు టికెట్ కేటాయించామని కేసీఆర్ తెలిపారు. చెన్నమనేని ఉత్తముడే అయినప్పటికీ.. పౌరసత్వం వివాదం కారణంగా టికెట్ దక్కలేదన్నారు. స్థానిక పరిస్థితులు, సుధీర్ఘ వడపోత తర్వాత సిటింగ్‌లకు కాకుండా కొత్తవారికి టికెట్ కేటాయించినట్లు చెప్పారు. అయితే టికెట్లు రానంత మాత్రాన చిన్నబుచ్చుకోవాల్సిన అవసరం లేదని, దక్కనివారు అనవసర హడావుడి చేసి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పార్టీ నేతలకు హితవు పలికారు. బీఆర్‌ఎస్ సముద్రం లాంటిదని, ప్రతి ఒక్కరికీ పెద్ద ఎత్తున అవకాశాలుంటాయని, పార్టీలోనే ఉంటూ అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. రాజకీయ జీవితమంటే ఎమ్మెల్యేగా పనిచేయడం మాత్రమే కాదని, ఎమ్మెల్సీ, రాజ్యసభ, ఎంపీ.. ఇలా ఇతర అనేక అవకాశాలుంటాయని చెప్పారు.చాలా మంది జడ్పీ చైర్మన్లు అయ్యే అవకాశం కూడా ఉంటుందన్నారు. భూపాలపల్లిలో వెంకటరమణారెడ్డికి టికెట్ ఇస్తామంటే మధుసూదనాచారి అండదండగా ఉంటామన్నారని, తాండూరులోనూ పైలట్ రోహిత్‌రెడ్డికి ఇస్తామంటే మహేందర్‌రెడ్డి మద్దతిచ్చారని తెలిపారు. సీట్లు దక్కలేదని పార్టీలో గందరగోళం సృష్టించే పరిస్థితుల్లేవని, తమ పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని అన్నారు. అదే సమయంలో పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే వారు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని, బయటకు పంపడమే జరుగుతుందని హెచ్చరించారు. ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేసిన వ్యాఖ్యలపై కేసీఆర్ స్పందిస్తూ.. 115 మంది జాబితాలో ఆయనకు టికెట్ ఇచ్చామని, పోటీ చేయడం, చేయకపోవడం ఆయన ఇష్టానికే వదిలేస్తున్నామని అన్నారు. తమ పార్టీ, ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యమిస్తోందని, స్థానిక సంస్థల్లో, ఇతర పదవుల్లోనూ వారికి 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నామని తెలిపారు.

### అక్టోబరు 16న బీఆర్‌ఎస్ మేనిఫెస్టో..

అక్టోబరు 16న వరంగల్‌లో సింహగర్జన సభ ఏర్పాటు చేసి.. అసెంబ్లీ ఎన్నికలకు బీఆర్‌ఎస్ మేనిఫెస్టోను ప్రకటిస్తామని కేసీఆర్ తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ తమకు సమీప పోటీలో కూడా లేవన్నారు. తెలంగాణలో బీజేపీకి ప్రాధాన్యం పెరుగుతోందన్న ప్రచారం మిలీనియం జోక్ అని ఎద్దేవా చేశారు. ఒక్క చాన్స్ ఇవ్వాలంటున్న కాంగ్రెస్ పార్టీకి 50 ఏళ్లు ప్రజలు అవకాశం ఇస్తే ఏం చేశారని ప్రశ్నించారు. ఇక మజ్లిస్, బీఆర్‌ఎస్ స్నేహ బంధం భవిష్యత్తులోనూ కొనసాగుతుందని వెల్లడించారు. ఈసారి 95 నుంచి 105 స్థానాల్లో బీఆర్‌ఎస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పాత రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లోని మొత్తం 29 స్థానాల్లో బీఆర్‌ఎస్, మజ్లిస్ సంయుక్తంగా గెలుస్తాయన్నారు. రెండు పార్టీలు కలిసి రాష్ట్రంలోని 17 ఎంపీ స్థానాల్లో విజయం సాధిస్తామన్నారు. 2024 పార్లమెంటు ఎన్నికల తర్వాత జాతీయ స్థాయిలో బీఆర్‌ఎస్ పార్టీకి ప్రత్యేక స్థానం ఉంటుందని అన్నారు. రాష్ట్రంలోనే కాకుండా.. దేశంలోనూ ఏ పార్టీతో తమకు పొత్తు ఉండదని స్పష్టం చేశారు. కాగా, బీఆర్‌ఎస్ అభ్యర్థుల తొలి జాబితాను అధినేత కేసీఆర్ ప్రకటించిన నేపథ్యంలో సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గ కేంద్రాల్లో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకొన్నాయి.

# బీసీ బంధు ఎంపికలో సర్పంచ్ లదే హవా..?

● లబ్ధిదారులను ఏ ప్రాతిపదికన ఎంపిక చేశారు?




**నర్సింహులపేట, శుభ తెలంగాణ :**బీసీ బంధు పథకాన్ని అర్హులైన వారికి కాదని.. ఎమ్మెల్యే, సర్పంచ్ చెప్పిన వారికి ఎలా ఇస్తారని మండలంలోని బీసీ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరిపెడ మండలం కేంద్రంలో బీసీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన బీసీ బంధు చెక్కులను స్థానిక ఎమ్మెల్యే రెడ్యా నాయక్ లబ్ధిదారులకు అందజేశారు.సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మండలంలోని పలువురు బీసీ బంధు దరఖాస్తుదారులను ఇటీవల అప్లై చేసుకుని నిరాశకు గురయ్యారు. బీసీ బంధు లబ్ధిదారులను ఏ ప్రాతిపదికన ఎంపిక చేశారో తెలపాలని లబ్ధిదారులు నిలదీశారు. ఎమ్మెల్యే వద్ద ఫైనల్ చేసి తమకు ఇచ్చిన జాబితాలో ఉన్న పేర్లకే తాము బీసీ బంధు అందజేశామని అధికారులు సమాధానం ఇచ్చారు. కమిషన్ల దావతుల పేరుతో బీసీ బందు నీరుగారిపోయిందని పలు బీసీ సంఘాల నాయకులు, లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. లబ్ధిదారుల ఎంపిక విషయంలో జరిగిన అవకతవకలను ఎందుకు పట్టించుకోలేదని కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బిఆర్ఎస్ కార్యకర్తల ఆనందోత్సవాలు.



**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :** బిఆర్ఎస్ కార్యకర్తలు గూడూరు మండల కేంద్రంలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మెల్యేగా రెండుసార్లు వరుసగా గెలుపొంది ముచ్చటగా మూడోసారి కేసీఆర్ నాయకత్వంలో మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ పొందిన బానోత్.శంకర్ నాయక్ మూడోసారి కూడా ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ సాధించాలని బిఆర్ఎస్ కార్యకర్తలు సీఎం కేసీఆర్ విడుదల చేసిన అభ్యర్థుల ప్రకటనలో టీవీలకు అతుక్కుపోయిన అభ్యర్థులు ఒకసారిగా మహబూబాబాద్ శాసనసభ్యులు శంకర్ నాయక్ టికెట్ రావడంతో మండల కేంద్రానికి చేరుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని స్వీట్లు తినిపించుకున్నారు. జాతీయ రహదారి రోడ్డుపై టపాసులు పేల్చి శంకరన్న నాయకత్వం వర్ధిల్లాలి, అంటూ బిఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలతో టపాస్సుల శబ్దాలతో గూడూరు మండల కేంద్రం శబ్దధ్వనులతో ఒక్కసారిగా మార్మోగింది. మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి సంబరాలలో మాట్లాడుతూ కష్టంలో ఆదుకునే మహోన్నత నాయకుడు బానోతు శంకర్ నాయక్ మాత్రమే అని పేదలకు కన్నీళ్లు తుడిచే నాయకుడు కేసీఆర్ మళ్ళీ శంకర్ నాయక్ కు బిఆర్ఎస్ టికెట్ ఇవ్వడంతో ఈసారి అధిక మెజార్టీతో మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే శంకర్ నాయక్ రికార్డులకు ఎక్కుతారని ఆయన అన్నారు. జిల్లా కోఆప్షన్ ఎండి ఖాసీం, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, ఐలబోయిన సమ్మక్క, వాంకుడోత్ కటార్ సింగ్, జలగం సంపత్ రావు, మండల కో ఆప్షన్ ఎండి రహీం, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోద ఎల్లయ్య, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు ఆనందోత్సవాల మధ్య సంబరాలు..



**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ మూడోసారి ఎమ్మెల్యే హనుమంత్ సిందేకు దక్కడంతో పిట్లం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఒక కుటుంబం లాగా వెలసి ఆనందోత్సవాల మధ్యన అంగరంగ వైభవంగా పండగ వాతావరణం లో టపాకాయలు కాలుస్తూ స్వీట్లు పంచిపెట్టుకుంటూ ఆటపాటలతో సంతోషంతో ఘనంగా సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడవసారి ఎమ్మెల్యే టికెట్ శాసనసభ్యులు హనుమాన్ సిందే కు దక్కడం వారి యొక్క పాలన విధానం జుక్కల్ నియోజకవర్గం ప్రజల పట్ల వారు చేసిన సేవ ప్రేమ పాలన గుర్తించి వారిపై ప్రజలకు ఉన్న ప్రేమ అన్ని గుర్తించి సీఎం కేసీఆర్ అభినందిస్తూ వారికి మూడోసారి ఎమ్మెల్యే టికెట్ను ఇచ్చారని అది ఎంతో ఆనందదాయకమని చాలా సంతోషంగా ఉందని సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కవిత విజయ్ పిట్లం మండల సర్పంచ్ల పురం అధ్యక్షులు మందడి నారాయణరెడ్డి మరియు పిట్లం మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి నర్సాగౌడ్ కరీం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెడ్యాకు అసెంబ్లీ టికెట్ .. బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు



**నర్సింహులపేట, శుభ తెలంగాణ :**డోర్నకల్ సిట్టింగ్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ టికెట్ కేటాయించడంపై ఎంపీపీ టేకుల సుశీల యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. సోమవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం సమీపంలో"జై రెడ్యా నాయక్" నినాదాలు చేశారు. డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ డోర్నకల్ నుంచి వరుసగా ఎనిమిదవసారి అసెంబ్లీ బరిలో బీఆర్ఎస్ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీపీ టేకుల సుశీల యాదగిరి రెడ్డి మాట్లాడుతూ... నిస్వార్థపరుడు, నిజాయితీపరుడు, ఓటమి ఎరగని నాయకుడిగా డిఎస్ రెడ్యా నాయక్ అని అన్నారు. మరోసారి ఎమ్మెల్యే రెడ్యానాయక్ పై విశ్వాసం ఉంచి టిక్కెట్ కేటాయించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ భారీ మెజారిటీతో మళ్లీ అసెంబ్లీకి పంపిస్తామని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తూ కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దేవేందర్, సర్పంచ్ల పోరం మండల అధ్యక్షులు మెరుగు శంకర్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు రవి నాయక్, స్థానిక సర్పంచ్ వేముల రజిత రామ్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సంజీవరెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యుడు తోట సురేష్, వివిధ గ్రామాల సర్పంచులు మందుల యాకన్న, బోడపట్ల నరసయ్య, ఎంపిటిసిలు అనిల్, మధు రెడ్డి, యూత్ అధ్యక్షుడు సురేష్ నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మారపంగు వీరన్న, వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు రామన్న గౌడ్, వీరు నాయక్,సత్తిరెడ్డి, లింగ నాయక్, శ్రీను నాయక్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# మనుషుల అక్రమ రవాణా పైన అంగన్వాడీ టీచర్ లకు ట్రైనింగ్.

## యువత ఇంటర్నెట్ మొబైల్ ద్వారా సైబర్ ట్రాఫికింగ్ గురి కావద్దు.




**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :**మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచం లోనే అతి పెద్ద నేరం గా పరిగణించబడుతుందని ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు,మహిళలు దీనికి గురి అవుతున్నారనీ ప్రజ్వల సంస్థ సీనియర్ కో-ఆర్డినేటర్ చంద్రయ్య అన్నారు.అంగన్వాడి టీచర్లకు అమ్మాయిల అక్రమ రవాణాపై గూడూరు మండలం బొద్దుగొండ రైతువేదికలో శిక్షణ తరగతులు రెండు రోజులు నిర్వహిస్తారని, ప్రజల శిక్షణలో నేర్చుకున్న అంశాలను సమాజంలో అమలు చేయాలనీ, ప్రతి గ్రామం లో ఇలాంటి కార్యక్రమం లను చేయడానికి ప్రజలను అప్రమత్తం చేయడానికి మా సహకారం ఉంటుందని అని అన్నారు.అంగన్వాడీ టీచర్ తమ పరిధి లోని అన్ని వర్గాల ప్రజల సామజిక ఆర్థిక స్థితి గతులపై అవగాహనా పెంచుకొని అందరిని అప్రమతం చేయాలనీ అన్నారు.ప్రజ్వల సంస్థ సీనియర్ కోఆర్డినేటర్ చంద్రయ్య మాట్లాడుతూ ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఈ అక్రమ రవాణాకు మరియు లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా గత 27 సంవత్సరాలుగా పద్మ శ్రీ డా. సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో సంబంధిత ఐసిడిఎస్ పోలీస్, జ్యూడిషల్ డిపార్ట్మెంట్ సమన్వయముతో ఇప్పటి వరకు 28000 మంది అమ్మాయిలను మహిళలను కాపాడి వారికీ పునరావాసం కల్పించడం జరిగిందని నేటి యువత ఇంటర్నెట్ మొబైల్ ద్వారా సైబర్ ట్రాఫికింగ్ కి గురి అవుతున్నారని వారిని గమనిస్తూ అప్రమత్తం చేయాలనీ అన్నారు. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలలో అంగన్వాడీ టీచర్ లకు అవగాహనా కల్పిస్తూ సమాజ జాగృతి సంఘాలను ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య వంతం చేస్తున్నామని అన్నారు. ఈ శిక్షణలో టీచర్లకు లఘు చిత్రల ద్వారా అవగాహనా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ప్రజ్వల కోఆర్డినేటర్ చంద్రయ్య ,శ్రీకాంత్,శ్రావ్య సర్పంచ్ ముక్క లక్ష్మణ్ రావు ,అంగన్వాడీ సూపర్వైజర్ అనిత, జ్యోతి, కళావతి, రాజేశ్వరి, విజయకుమారి తదితర అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# రక్తనమునాల సేకరణ, రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు.

## అయోధ్య పురం పిహెచ్ సీ డాక్టర్ యమునా.

**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అయోధ్య పురం డాక్టర్ యమున ఆధ్వర్యంలో మట్టేవాడ గ్రామపంచాయతీ పరిధిలోని మారుమూల గ్రామమైన నెలవంచ లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది, ఇట్టి శిబిరం లో మొత్తం 56 మంది నీ పరీక్షించి మందులు ఇవ్వడం జరిగిందనీ,ముగ్గురు జ్వర తీవ్రత ఉన్న వారిని గుర్తించి రక్తపు నమూనాలను సేకరించి మలేరియా ఆర్ డి టి టెస్టులు చేసి మందులు ఇవ్వడం జరిగిందని యమునా తెలిపారు. క్యాంప్ అనంతరం గ్రామములో తిరిగి పరిసరాల పరిశుభ్రత, నీటి గుంటలు నిల్వల ను ఎప్పటికీ అప్పుడు తొలగించాలని ఆరోగ్య విద్యను అందించడం జరిగింది, అనంతరం డాక్టర్ యమునా మాట్లాడుతూ ఇంటి పరిసరాల పరిశుభ్రత తో మనం రోగాల బారన



పడకుంట ఉండవచ్చు అని అన్నారు. ఇట్టి శిబిరం లో ఎం సి హెచ్ డాక్టర్ దేవేందర్, హెచ్ ఈ ఓ లోక్యానాయక్,పి హెచ్ ఎన్ కోమల ,సూపర్ వైజర్, గణేశ్, హెల్త్ అసిస్టెంట్ సర్దార్ బాబు, గ్రామ కార్యదర్శి రమేష్,ఏఎన్ఎం పుష్పలత,స్టాఫ్ నర్సు రజిత, ఆశా లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజలకు డ్రంక్ అండ్ డ్రైవ్ పై అవగాహన కల్పించాలి..




**ఓలా, ఉబర్ సంస్థలు రహదారి భద్రత స్వీయ - క్రమశిక్షణ ఇవ్వాలి..**

**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**రాచకొండ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు ప్రతిష్టమైన ట్రాఫిక్ పోలీసులు ఎన్ఫోర్స్ మెంట్ ద్వారా రోడ్లను సురక్షితంగా మార్చడానికి, నేర కార్యకలాపాలకును అరికట్టడానికి కట్టుబడి ఉన్నారు. గత పది రోజుల వ్యవధిలో 11 ఆగస్టు 2023 నుండి 20 ఆగస్టు 2023 వరకు రాచకొండ ట్రాఫిక్ జోన్ - 2 పోలీసులు మద్యం సేవించి వాహనాలు నడిపినందుకు (175) మంది పై కేసు నమోదు చేశారు. 2023 సంవత్సరంలో ఇప్పటివరకు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు (4306) ఎల్బీనగర్ ట్రాఫిక్ జోన్ పోలీసు వారు నమోదు చేశారు. ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే (3) క్యాబ్ డ్రైవర్లు ప్రఖ్యాత ఎం.ఎన్.సి - మోటార్ వెహికల్ అగ్రిగేటర్లు అంటే ఒలా, ఉబర్ వారి సొంత భద్రత, ప్రయాణికులను పట్టించుకోకుండా మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. రోడ్డుమీద మద్యం తాగి వాహనాలు నడిపే వ్యక్తులందరిపై సంబంధిత చట్ట నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వారు చేసే సంస్థలు ఈ సంఘటన గురించి తెలియజేశారు. వారిపై అవసరమైన చర్యలు తీసుకోవాలని వారి ఉద్యోగులకు రహదారి భద్రత విద్యను నిర్వహించాలని కోరారు సురక్షితమైన రోడ్లపై డ్రైవింగ్ చేస్తున్నప్పుడు డ్రైవింగ్ చేస్తున్నప్పుడు పౌరులు తమ పౌరభావం, బాధ్యతను ప్రదర్శించాలి. రహదారి భద్రత నియమాలకు కట్టుబడి ఉండటానికి స్వీయ - క్రమశిక్షణ ఈ అంశంలో కీలకమైన అంశం అని అన్నారు. రహదారి భద్రతను నివారించడానికి, ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచడానికి ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని పౌరులకు విజ్ఞప్తి చేశారు.

# సీనియర్ సిటిజెన్లకు చిరు సన్మానం



**నర్సింహులపేట, శుభ తెలంగాణ :**సీనియర్ సిటిజెన్లకు ఆదర్శ మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో "హ్యాపీ సీనియర్ సిటిజన్ డే" ఘనంగా నిర్వహించి పలువురు సిటిజెన్లకు సన్మానంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం సంజీవయ్య, సిసిలు బీముడు, సమ్మయ్య, అకౌంటెంట్ మల్సూరు, వివోఏలు సుశీల, సునీత, శోభ, శశిరేఖ, రాణి, పారిజాత, తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ లో ఊపందుకున్న బీజేపీ

**టికెట్ రేస్ లో ప్రభాస్ నాయక్**



**నర్సింహులపేట, శుభ తెలంగాణ :**డోర్నకల్ నియోజకవర్గంలో నియోజకవర్గ నాయకులు బానోతు ప్రభాస్ నాయక్ రాకతో బీజేపీ పార్టీలో భారీగా చేరికలు ఊపందుకున్నాయి. ఇటీవల మరిపెడ మండలం నీల్కుర్తికి చెందిన బారాస కార్యకర్తలు కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. మరియు దంతాలపల్లి మండలం తూర్పు తండకు చెందిన బీఆర్ఎస్ యువజన నాయకులు, ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు బానోత్ ప్రభాస్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రామచంద్రారావు సమక్షంలో బిజెపి పార్టీలో పలువురు చేరారు. త్వరలో నర్సింహులపేట, కురవి, చిన్నగూడూరు, డోర్నకల్, సీరోల్, మరిపెడ మండలాల్లో భారీగా చేరికలు ఉంటాయని నియోజకవర్గ నాయకులు భానోత్ ప్రభాస్ నాయక్ ఇటీవల తెలిపారు. డోర్నకల్ లో బిజెపి పార్టీలో నూతన ఉత్తేజంతో, ప్రభాస్ నాయక్ ఆధ్వర్యంలో భారీగా చేరికలు ఊపందుకున్నాయి. నియోజకవర్గంలో పాత, కొత్త తేడా లేకుండా అందర్నీ ఒక తాటిపైకి తీసుకొస్తూ, ఏకతాటిపైకి తీసుకొస్తున్నారు. యువత బిజెపి వైపు ఆకర్షితులై బానోతు ప్రభాస్ నాయక్ ఆధ్వర్యంలో ప్రతి పల్లెకు బిజెపి పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. దంతాలపల్లి మండలం తూర్పు తండకు చెందిన భానోత్ ప్రభాస్ నాయక్ స్థానికంగా ఉంటూ, ప్రజా సమస్యలు తెలిసిన వాడిగా డోర్నకల్ నియోజకవర్గ బిజెపి టికెట్ ఆశిస్తున్నాడని సమాచారం. ప్రజల్లో ఉంటూ మంచి పట్టున్న నాయకుడిగా పలువురు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. బిజెపి హై కమాండ్ డోర్నకల్ టికెట్ పై పెసరత్తు చేస్తున్నట్లు సమాచారం. టికెట్ రేసులో ముందు వరుసలో ప్రభాస్ నాయక్ ఉండడం ఆయనకు కలిసి వచ్చే అవకాశంగా భావించవచ్చు. బిజెపి యువ నాయకులు ప్రభాస్ నాయక్ టికెట్ ఖాయం కానుందని ఆ పార్టీలో జోరుగా ప్రచారం జరుగుతుంది. యువకుడిగా, స్థానికుడిగా , పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనే నాయకుడిగా, బిజెపి పార్టీ చేరికలలో ఉత్సాహం పెంపొందించే నేతగా, అందరికీ అందుబాటులో బానోతు ప్రభాస్ నాయక్ కలిసి వచ్చే అవకాశముగా పలువురు పేర్కొంటున్నారు.

# చింతపల్లి సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే

శుభ తెలంగాణ ::చింతపల్లి మండల కేంద్రంలోని కొలువైన సాయినాధుని యొక్క ఆశీస్సులు ఉండాలని దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సాయినాధునికి ప్రత్యేక పూజలు చేశారు ఇందులో వారికి ఘనంగా సన్మానం చేశారు అదేవిధంగా రవీంద్ర కుమార్

నామీద నమ్మకం తో రానున్న ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి కృతజ్ఞతలు

-కచ్చితంగా కలిసి కట్టుగా పనిచేసి కేసీఆర్ మన మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టాలి

-నాకు ఎవరి మీద అసంతృప్తి, బాధ గానీ లేదు అందరినీ కలుపుకుని పోతా.

-ముఖ్యమంత్రి కేసీఆర్ ఎప్పుడూ చెప్తారు, ఎలక్షన్ ల వరకే పార్టీలు,తరువాత ప్రజలంతా మనవాళ్లే అని.నాకు సాధ్యమైనంత వరకు అందరికీ మంచిచేయలనే కోరుకుంటాను ఎన్నికల్లో దేవరకొండ ప్రజలందరూ ఒకసారి ఆలోచించి మంచి మనసుతో నన్ను దీవించాలిఎక్కడెక్కడ వారో వస్తారు,ఏవేవో మాట్లాడుతారు,అవన్నీ సాధారణం.

-నిజంగా మీకోసం ఆలోచించే వారెవరో ఆలోచించి ఓటు వేయాలి



-మీకు మరో ఐదేళ్లు మరింత మెరుగైన సేవ చేసేందుకు అవకాశం కల్పించాలిఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా చింతపల్లి సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీనే నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీకి ఒక సైనికుడిలా పని చేశా


- పంజాల రామాంజనేయులు గౌడ్
- రామాంజనేయులు గౌడ్ కు
- మద్దతుగా భువనగిరి నియోజకవర్గం నుండి గాంధీభవన్ కు భారీగా బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు



శుభ తెలంగాణ :సోమవారం రోజున హైదరాబాద్ లో గాంధీ భవన్ కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ అభ్యర్థిగా తనకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని పంజాల రామాంజనేయులు గౌడ్ %ూజజ% కమిటీకి భువనగిరి %మీూా %టికెట్ కోసం దరఖాస్తు %ణణ% ద్వారా 50,000 అందజేశారు.
ఈ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ప్రజా ప్రతినిధులు భారీగా గాంధీ భవన్ కి వెళ్ళారు.

# బిఆర్ఎస్ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు చేసినారు

☛ అడ్డగూడూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే టికెట్ వచ్చిన ఆనందంలో బాణ సంచాలు కాల్చి,స్వీట్లు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు...



శుభ తెలంగాణ : పనుమటి సైదులు అడ్డగుడూరు మండల రిపోర్టర్.తుంగతుర్తి శాసనసభ నియోజకవర్గానికి మూడోసారి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డా.గాదరి కిశోర్ కుమార్ కు ఎమ్మెల్యే టికెట్ ను తెలంగాణ భవన్ లో నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రకటించిన విషయాన్ని తెలుసుకున్న యావత్ తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అడ్డగూడూర్ మండల కేంద్రంలో గల అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ మండల కార్యకర్తలు భారీ ఎత్తున వచ్చి బాణ సంచాలు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి అందరు ముక్త కంఠంతో రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం గెలుపొందాలని అలాగే తుంగతుర్తి నియోజకవర్గంలో డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ ను ముచ్చటగా మూడో సారి ఎమ్మెల్యే గా భారీ మెజారిటీతో గెలిపించుకోని తీరుతామని బిఆర్ఎస్ కార్యకర్తలు గట్టిగా నినాదాలతో అడ్డగూడూర్ మండలం దద్దరిల్లేలా నినాదాలు చేశారు. అనంతరం మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్ మాట్లాడుతూ... తెలంగాణ భవన్ లో సీఎం కేసిఆర్ తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ పేరును ప్రకటించినందుకు ముందుగా సీఎం కేసిఆర్ ధన్యావాదాలు తెలుపుతూ మా గెలుపు గుర్రం కిశోర్ అన్నకు శుభాకాంక్షలు తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గంలో రెండుసార్లు విజయకేతనం ఎగుర వేసిన కిశోర్ కుమార్ గతంలో 60 ఏండ్లలో ఏం ఇతర పార్టీలు చేయనటువంటి అనేకమయిన అభివృద్ధి పనులు చేసినటువంటి కిశోర్ కుమార్ ను ఉమ్మడి నల్లగొండలోనే అత్యధిక ఓట్లతో గెలుపొందిన ఎమ్మెల్యే గా మేమంతా కలిసి కట్టుగా అత్యధిక మెజారిటీతో గెలిపించడం కోసం మండల నాయకత్వం మొత్తం కలిసి కట్టుగా పనిచేస్తూ ముందుకు సాగిపోతామని అన్నారు. వెనుకబడిన తుంగతుర్తి నియోజకవర్గ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ గదారి కిశోర్ కుమార్ నే వచ్చే ఎన్నికల్లో గెలిపించుకుంటామని ధీమా చేశారు. కిశోర్ కుమార్ గెలుపుకోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ యంపిటీసి పూలపెల్లి జనార్ధన్ రెడ్డి,పట్టణశాఖ అధ్యక్షుడు నాగులపెల్లి దేవగిరి,ఉప సర్పంచ్ వడకాల రణధీర్ రెడ్డి,బిఆర్ఎస్ మండల నాయకులు పరమేష్ గూడెపు, బిఆర్ఎస్వి తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలెంల అరవింద్,బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు పయ్యావుల రమేష్,పట్టణకార్యదర్శి గజ్జెల్లి రవి,బిఆర్ఎస్ నాయకులు బాలెంల విద్యాసాగర్,గూడెపు పరమేష్,చుక్క బాబు ఉప సర్పంచ్,వార్డు మెంబర్ దాసరి బాలరాజు, బిఆర్ఎస్ మండల నాయకులు బాలెంల అయోధ్య, బాలెంల మధు,అలువాల శంకర్,చెరుకు మధు,తాడోజు లక్ష్మణాచారి,సుంకరి అఖిల్ యాదవ్,గుగ్గిళ్ళ భరత్,గూడెపు సురేష్, గూడెపు ఎల్లయ్య,గూడెపు వెంకన్న,బాలెంల జనార్ధన్,కత్తుల నరేష్,బోడ వెంకటయ్య,మద్ది సత్తయ్య,పనుమటి సైదులు,వరిగడ్డి లోకేష్,బోడ సతీష్,ప్రభు,నరేష్,సోమయ్య, సూర్యకుమార్,బాబు,వీరలక్ష్మీ,వినోద,బాబు,నరేంధర్,మహేష్ ,భరత్,నవీన్,ఉమేష్,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# మద్దిరాలలో సంబరాలు చేసుకున్న బీఆర్ఎస్ నాయకులు


శుభ తెలంగాణ :సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ అభ్యర్థిగా మూడవ సారి డా. గాదరి కిశోర్ కుమార్ కి టికెట్ ప్రకటించిన సందర్భంగా మద్దిరాల మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు ఎస్ ఏ రజాక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు బాణసంచా కాలిచ్చి స్వీట్లు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ఎంపీపీ శ్రీరాం రెడ్డి,గ్రంధాలయ డైరెక్టర్ రవీందర్ రావు, సర్పంచ్ల ఫోరమ్ మండల అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి, జిల్లా నాయకులు గుడ్ల వెంకన్న, కోడి శ్రీను మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,వివిధ గ్రామల సర్పంచ్లు



ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, రైతు బంధు సమితి కోఆర్డినేటర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దళిత బంధు ఇస్తే అందరికీ ఇవ్వాలి





శుభ తెలంగాణ :మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని కాదూలూర్ గ్రామస్తులు దళితులందరికీ దళిత బంధు పథకం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీవో కార్యాలయంలో నిరసన చేపట్టారు ఎంపిడిఓ గారికి వినతి పత్రాన్ని తిసుకోవాలని కోరగా కొంది సేపు బయటకు రాలేదు ఎంపీడీవో బయటకు రావాలి రావాలి అంటూ నినాదాలతో హోరెత్తించారు ఎంపిడిఓ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేశారు కాసేపటి తరువాత బయటకు వచ్చారు దళితులందరూ కలిసి ఎంపిడిఓ భారతికి వినతిపత్రాన్ని అందజేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమం కోసం దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకం అమలు చేస్తుండగా మా కాదూలుర్ గ్రామంలో 100,దళిత కుటుంబాలు ఉన్నాయని కేవలం మూడు మాత్రమే కేటాయించడంపై ఏమిటాని ఆవేదన వ్యక్తం చేశారు. ఇస్తే 100 మంది నిరుపేద దళిత కుటుంబాలకు దళిత బంధు పథకం అమలు చేయాలని లేకుంటే మా కాదులూర్ గ్రామానికి మొత్తమే దళిత బంధు వద్దు అంటూ నినాదాలతో హోరెత్తించారు అనంతరం వారు అధికారులకు స్థానిక ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ గారికి వినతుల ద్వారా అయా మేము నిరుపేద కుటుంబానికి చెందిన వాళ్లాము మాపై దయ తలసి మాకు ఈ దళిత బంధుతో జీవనోపాధిని పోంది బతుకుతాం సార్ అని విజ్ఞప్తి చేశారు ఈకార్యక్రమంలో కాదూలుర్ గ్రామస్తులు దళిత కుటుంబ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బిబిఏ కోర్స్ లో చేరడానికి దోస్త్ స్పెషల్ డ్రైవ్...

ఎల్బీనగర్, ఆగస్ట్ 21 శుభ తెలంగాణ : ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ లో విద్యా సంవత్సరం 2023-24 గాను బీబీఏ కోర్సులో చేరడానికి దోస్త్ ద్వారా స్పెషల్ డ్రైవ్ ఆగస్ట్ 28 నుండి సెప్టెంబర్ 4 వరకు పొడిగించబడిందని ఆసక్తి కలిగిన విద్యార్థులు వెబ్ ఆప్షన్స్ ఇవ్వాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జోత్స్న ప్రభ తెలియజేశారు. బహుళ జాతి సంస్థలు, దేశీయ కార్పొరేట్ సంస్థలు, విదేశాలలో ఎంబీఏ చదవడానికి అలాగే ఉద్యోగ అవకాశాలు మెండుగా లభించడానికి ఈ కోర్స్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని, స్పెషల్ డ్రైవ్ ద్వారా ఇచ్చిన అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు కూడా ఇతర సాధారణ డిగ్రీ లతో




సమానంగా అవకాశాలు ఉంటాయి. కావున విద్యార్థుల అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు.

# పెండింగ్ లో వున్న వేతనాలను చెల్లించాలి

- ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు




శుభ తెలంగాణ : చింతపల్లి మండల కేంద్రంలోని స్కూల్ హాస్టల్, కస్తూరిబా గాంధీ హాస్టల్, కార్మికుల సమస్యలు పరిష్కరించి, పెండింగ్ లో వున్న వేతనాలను చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు చింతపల్లి మండల సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ఆయన మాట్లాడుతూ, గత 10 సంవత్సరాల నుండి , హాస్టల్లో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయకుండా ప్రభుత్వం వారితో పెట్టి చాకిరి చేయిస్తుంన్నారని ఆరోపించారు. కనీస వేతనం 26వేల రూపాయలు ఇస్తూ, వారికి ,పిఎఫ్ , ఈఎస్ఐ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలి ప్రతినెల జీతాలు 5 తేదీ వరకు ఇవ్వాలని ఆయన హెచ్చరించారు ఇప్పటికే జిల్లాలో 5 నెలల పెండింగ్ జీతాలతో వాళ్ల కుటుంబాలు గడవక వారు నానా ఇబ్బందులు పడుతు శ్రమ దోపిడీకి గురవుతున్నారని,ప్రభుత్వం ఇప్పటికైనా వారి సమస్యలు పరిష్కరించి వాళ్లను పర్మెంటు చేయాలని, చేయకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరవారధిగా సమ్మెలు, ఆందోళన కార్యక్రమాలు, కలెక్టరేట్ లను ముట్టడిస్తామని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు... అధ్యక్షులు గోవిందు శ్వేత, ఉపాధ్యక్షులు నల్లవెల్లి యాదమ్మ, పల్లెటి సైదమ్మ, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి విజయ, సహాయ కార్యదర్శులు కొడిదాల భాగ్యమ్మ, చలి చీమల కలమ్మ, కోశాధికారి కన్నెబోయిన చంద్రకళ. ఈ కార్యక్రమంలోజంగమ్మ ,సాలమ్మ ,చెన్నమ్మ తదిరులు పాల్గొన్నారు.

# మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు.



గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :డీలర్లు ఫర్టిలైజర్స్ ని ఎక్కడ కొనుగోలు చేసినారు, సంబంధిత పత్రాలు, ఇన్వాయిసులు, స్టాక్ రిజిస్టర్లు బిల్ బుక్ లను పరిశీలించడం జరిగిందని గూడూరు మండల కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి రాకేష్ డీలర్లకు పలు సూచనలు చేయడం జరిగింది.

**సూచనలు:-**

1. ఫర్టిలైజర్ డీలర్లు అందరూ అధికృత డీలర్ల వద్ద (సెంట్రల్ లైసెన్స్ ఉన్న హోల్సేల్ డీలర్ల వద్ద)/నేరుగా కంపెనీ వద్ద మాత్రమే ఫర్టిలైజర్ లను కొనుగోలు చేయాలి.
2. డీలర్లు తాము ఎక్కడినుంచి ఫర్టిలైజర్ లను కొనుగోలు సంబంధించి ఓ ఫారంలను తమ యొక్క లైసెన్సులలో ఇంక్లూడ్ చేసుకోవలెను.
3. ఫర్టిలైజర్ స్టాక్ రిజిస్టరు,బిల్ బుక్కులను మెయింటైన్ చేయవలెను. వీటిని రోజు వారీగా అప్డేట్ చేయవలెను.
4. ఫర్టిలైజర్ అమ్మకాలను ఈపాస్ మిషన్ల ద్వారా మాత్రమే చేయవలెను. ఫర్టిలైజర్ కొనుగోలు చేసిన రైతు యొక్క వేలు ముద్రను ఈపాస్ మెషిన్ లో నమోదు చేయవలెను.
5. డీలర్లు తమ వద్ద ఉన్న ఫర్టిలైజర్ స్టాక్ మరియు ఈపాస్ మెషిన్ లో ఉన్నటువంటి స్టాక్ ను సమంగా ఉండేలా చూసుకోవలెను. తమ వద్ద ఈపాస్ మెషిన్ లో కన్నా ఎక్కువ లేదా తక్కువ స్టాక్ ను ఉంచరాదు. దీనివలన మన మండలానికి మన జిల్లాకు మొత్తంగా మన రాష్ట్రానికి ఫర్టిలైజర్ అలాట్మెంట్ జరగకుండా నిరోధం ఏర్పడే అవకాశం ఉన్నది.
6. కావున ఫర్టిలైజర్ డీలర్లు అందరూ అమ్మకాలను ఈపాస్ మెషిన్ ద్వారా మాత్రమే చేయాలని కోరడమైనది.
7. పై సూచనలను తప్పక పాటించి అమ్మకాలను జరపాలని మండల వ్యవసాయ అధికారి రాకేష్ ఫర్టిలైజర్ డీలర్లకు సూచించనైనది. సూచనలను అధిగమించిన డీలర్ల వివరాలను పై అధికారులకు సమర్పించి వారి యొక్క లైసెన్స్ సస్పెండ్ అయ్యేలా చర్యలు తీసుకోబడును అని తెలిపారు.

# ఈనెల 23న మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణస్వీకారం



వలిగొండ ఆగస్టు 21 శుభ తెలంగాణ :)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలకేంద్రంలో సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో వలిగొ%శీ%డ , రామన్నపేట మార్కెట్ నూతన చైర్మన్ గా 23వ తారీకు రోజున ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా చైర్మన్ పైల్ల రాజ్య వర్ధన్ రెడ్డి సోమవారం రోజున స్థానిక సాయి గణేష్ ఫంక్షన్ హాల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా ముఖ్య అతిథులుగా విద్యుత్ శాఖ మాత్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు పైల శేఖర్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య విచ్చేయనున్నారని ఆయన అదేవిధంగా నా పదవికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. ఈనెల 23 తారీకు బుధవారం రోజున దోనూరు ప్రతాపరెడ్డి గార్డెన్స్ లో ప్రమాణస్వీకారం జరగబోతుందని ఈ కార్యక్రమానికి చైర్మన్ వైస్ చైర్మన్ మరియు డైరెక్టర్లు తో ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజు, వైస్ ఎంపీపీ భాత రాజు ఉమా బాల నరసింహ, సర్పంచ్ బోల్ల లలిత శ్రీనివాస్ ,ఎంపీటీసీలు యశోద కొమురయ్య, భాగ్యమ్మ రాజు ,మార్కెట్ డైరెక్టర్లు మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి. పట్టణ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి.జిల్లా నాయకులు చెరుకు శివయ్య గౌడ్. పడమటి మమతారెడ్డి.సర్పంచులు సాగర్ రెడ్డి శివశాంతి రెడ్డి సత్తిరెడ్డి మాజీ ఎంపీపీ జనార్దన్ రెడ్డి, దేగల పాండు, కీసర్ల సత్తిరెడ్డి, ముద్దసాని కిరణ్ రెడ్డి సురకంటి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# యువత స్వయంకృషితో ఉపాధి అవకాశాన్ని ఎంచుకోవాలి...

- అబ్దుల్లాపుర్మెట్ చౌరస్తాలో ఎఎన్ డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటర్స్ ను ప్రారంభించిన: టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి



**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ :** అబ్దుల్లాపుర్మెట్ చౌరస్తాలో అనాజ్ పూర్ గ్రామ వాసి జొన్నల నర్సింగ్ యాదవ్ గారు ఏర్పాటు చేసిన ఎఎన్ డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటర్ షాపును సోమవారం టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. ఇప్పుడున్న డిజిటల్ యుగంలో ఇలాంటి ఫ్లెక్సీ ప్రింటర్స్ ప్రజలకు, రాజకీయ నాయకులకు, వ్యాపారస్తులకు ఎంతో చక్కగా ఉపయోగపడుతుందని, ఇలాంటి స్వయంకృషితో మరో నలుగురికి ఉపాధినివ్వడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిపి బుర్ర రేఖ మహేందర్ గౌడ్, జెడ్పిటిసి సభ్యులు బింగి దేవదాస్ గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ గౌడ్జ్ ఎంపిటిసి తాటిపెల్లి సౌమ్యరమేష్ గౌడ్, ఉపసర్పంచ్ చెరుకు కావ్యశివశంకర్ గౌడ్, కోఆప్షన్ సభ్యులు గౌస్ తో పాటు బుర్ర చంద్రంగౌడ్, పంది పెంటయ్య, బుర్ర దాసు గౌడ్, మునుకుంట్ల శ్రీధర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, సీహెచ్ భాస్కరచారి, లింగం, శ్రీకాంత్ గౌడ్, మహేందర్, నాతి ప్రదీప్ గౌడ్, బత్తిని వెంకటేశ్ , కిష్టయ్య, రఘు, వెంకటేష్, ఏర్పుల ప్రవీణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# బిసి బందు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే..


తెలంగాణ గాద్గే రజక సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పగడాల లక్ష్మణ్..



**శుభ తెలంగాణ :** తెలంగాణ గాద్గే రజక సంఘం గ్రేటర్ హైదరాబాద్ పగడాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని కలసి మా రజకులకు కెసిఆర్ ప్రవేశపెట్టిన బీసీ బందు పథకం లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించినందుకు మా రజకుల తరపున ఎమ్మెల్యేకు తెలంగాణ గాద్గే రజక సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పగడాల లక్ష్మణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ టీం ప్రధాన కార్యదర్శి పగిళ్ళ వెంకట్, జాయింట్ సెక్రెటరీ వెంకటయ్య, ఉపాధ్యక్షులు మహేష్, రాష్ట్ర అధ్యక్షులు పెదవుల బ్రహ్మయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడువెల్ గారు రాములు, కోఆర్డినేటర్ పగడాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ నియోజకవర్గంలో 300 మంది బీసీ బందు లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ..

- బీసీ బంధు పథకం నిరంతర ప్రక్రియ...
- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి...




**శుభ తెలంగాణ :**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం బీసీ బందు పథకం కోసం ఎంపిక చేసిన 300 మంది లబ్ధిదారులకు మూడు కోట్ల రూపాయల విలువచేసే చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... కులవృత్తులకు జీవం పోయడంతో పాటుగా ప్రతి కార్మికుడు, కార్మికుడిగా మిగిలిపోకుండా యజమాని కావాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేద కుటుంబాలకు బీసీ బందు పథకం ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నారు. బీసీ బంధు పథకం ద్వారా లక్ష రూపాయలు నిరంతరం కొనసాగే ప్రక్రియ అని అన్నారు. దరఖాస్తుదారులు ఎవరు అధైర్యపడవద్దని తెలిపారు. దశలవారీగా బీసీ బందు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్ రెడ్డి, భవాని ప్రవీణ్, సాగర్ రెడ్డి, సామ తిరుమలరెడ్డి, సీనియర్ నాయకులు కుంట్లూరు వెంకటేష్ గౌడ్, దేరంగుల కృష్ణ, డివిజన్ల అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్, లింగాల రాహుల్ గౌడ్, శ్రీశైలం యాదవ్, చిరంజీవి, తోట మహేష్ యాదవ్, నాయకులు సుర్వి రాజు గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, పలువురు అధికారులు, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నంబర్ వన్ పోలీసింగ్ అంటే ఇదేనా..?

- రాచకొండ ఎల్బీనగర్ డిసిపి కూడా మహిళే...
- భద్రత మాదే, బాధ్యత మాదే అని చెప్పుకోవడం విడ్డూరం...
- వైయస్సార్సీపీ అధ్యక్షురాలు వైఎస్. షర్మిల..



**శుభ తెలంగాణ :**స్వాతంత్ర్య దినోత్సవం రోజు రాత్రి 10 గంటలకు ఎల్బీనగర్ చౌరస్తాలో పెట్రోల్ మొబైల్ లో ఎక్కించుకుని రాత్రిరెండు గంటల దాకా గస్తీ నిర్వహించి ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్కు తీసుకొచ్చి అ గిరిజన మహిళపై పోలీసులు చేసిన దాడి ఘటన రాష్ట్ర ప్రభుత్వనికి సిగ్గుచేటని రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఎల్బీనగర్ పోలీసుల దాడిలో తీవ్రమైన గాయాలతో శ్యాం హాస్పిటల్లో ట్రీట్మెంట్ తీసుకుంటున్న బాధితురాలు వడిత్య లక్ష్మిని ఆమె పర్మర్శించారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిల మాట్లాడుతూ... నంబర్ వన్ పోలీసింగ్ అంటే ఇదేనా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదనే విషయం ఈ సంఘటన చూస్తే తెలుస్తోందన్నారు. ఈ సంఘటనకు బాధ్యతలు అయిన పోలీసులను వెంటనే ఎల్బీనగర్ ఎస్ఐ రవి కుమార్ పీసీఆర్ కు అటాచ్ చేశారు. అయితే అటాచ్ చేయడం కాదని, సస్పెండ్ చేయాలని, ఎల్బీనగర్ ఎస్.హెచ్.ఓ ను కూడా సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. రాచకొండ ఎల్బీనగర్ డిసిపి కూడా ఒక మహిళనే కదా అని, ఎల్బీనగర్ ఎస్.హెచ్.ఓ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. సమగ్ర దర్యాప్తు చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. బాధితురాలిని వైఎస్ షర్మిల పరామర్శించారు. షీ టీం ఏర్పాటు చేసి మహిళలను రక్షిస్తున్నామని చెప్పుకుంటున్న పోలీసు వ్యవస్థ, మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ ఘటనపై ఎందుకు స్పందించడం లేదని ఆమె అన్నారు. రక్షణగా ఉండాల్సిన పోలీసులు ఈ దారుణానికి పాల్పడితే స్వాతంత్ర్యాన్ని గౌరవించినట్లా? అని షర్మిల మండిపడ్డారు. బాధితురాలికి 120 గజాల స్థలం ఇస్తామని మంత్రి సబితా ఇంద్రారెడ్డి చెప్పారట.. కానీ, ఆ విషయం బహిరంగంగా ఎందుకు చెప్పలేదని షర్మిల ప్రశ్నించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటున్న పోలీసులు.. మహిళపై ఇంత దారుణమైన దాడికి పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోకపోవడం దేనికి సంకేతమన్నారు. ఎఫ్ఐఆర్ (%ఫ్×=%) నమోదు చేయకుండా ఒక మహిళపై థర్డ్ డిగ్రీ ఎలా ప్రయోగించారని షర్మిల ప్రశ్నించారు. బాధితురాలికి వెంటనే రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాగా, షర్మిల ధర్నా కారణంగా ట్రాఫిక్ జామ్ కావడంతో వైఎస్ షర్మిలతోపాటు పలువురు కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి హయత్ నగర్ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఆ తర్వాత లోటస్ పాండ్లోని ఆమె నివాసానికి తీసుకెళ్లారు. 'గిరిజన మహిళపై ఈ అరాచకానికి పాల్పడిన ఎస్ఐ రవికుమార్, కానిస్టేబుల్ పై చర్యలు ఎందుకు తీసుకోలేదు? బాధిత మహిళ పై దాడి చేసిన వారిని కాకుండా ఎవరో ఇద్దరు కానిస్టేబుళ్లని ఎందుకు సస్పెండ్ చేశారు? అసలు ఒక మహిళను ఇంత దారుణంగా కొట్టే హక్కు మీకు ఎక్కడిది? గిరిజన మహిళ లక్ష్మికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మేం చేపట్టిన ధర్నాను అడ్డుకోవడం సిగ్గుమాలిన చర్య' అని షర్మిల ట్విట్టర్ వేదికగా మండిపడ్డారు.

# సంక్షేమమే మా ధ్వేయం అభివృద్దే మా విధానం

- బడంగ్ పేట్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన
- విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**శుభ తెలంగాణ :** సంక్షేమమే మా ధ్వేయం అభివృద్దే మా విధానం సంక్షేమం-అభివృద్ధి రెండు కళ్ళ లాగా..అవే నినాదాలుగా....విధానాలుగా ముందుకెళ్తున్నాం అని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ గార్ల సహకారంతో మహేశ్వరం నియోజకవర్గంలోని కార్పొరేషన్లు,మునిసిపాలిటీలలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో అభివృద్ధికి బాటలు వేస్తూ ఆదివారం సాయంత్రం..28,29 డివిజన్లలో 2 కోట్ల 72 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ గార్ల ప్రత్యేక చొరవతో మహేశ్వరం నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు.బడంగ్ పేట్ కార్పొరేషన్ ను ఆదర్శ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతాం అన్నారు. పట్టణ ప్రగతిలో భాగంగా పట్టణాలు ఆదర్శంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మహేశ్వరం పర్యటనలో విడుదల చేసిన 150 కోట్లతో రెండు కార్పొరేషన్లలో, మునిసిపాలిటీలలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలోని అన్ని పట్టణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో ట్ర%శ్%క్ లైన్లు,నాళాల నిర్మాణాలతో వరదనీటి ముంపు సమస్యలకు పరిష్కారం చూపుతున్నట్లు తెలిపారు. నాళాల అభివృద్ధికి 110 కోట్లతో మహేశ్వరం నియోజకవర్గంలో పనులు జరుగుతున్నాయన్నారు.తాగునీటి సమస్య లేకుండా చేయటానికి 210 కోట్లతో మిషన్ భగీరథ ద్వారా పనులు చేపడుతున్నట్లు నూతన పైప్ లైన్లు,ట్యాంకులు, రిజర్వాయర్లు కడుతున్నామని నియోజకవర్గంలో బడంగ్ పేట్,మీర్ పేట్,జల్ పల్లి,తుక్కుగూడ ల పరిధిలోని 11 చెరువులలో 47 కోట్ల రూపాయలతో అభివృద్ధి, సుందరికరణ పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు.



# పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు ఎమ్మెల్యే

దేవరకొండ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్

**శుభ తెలంగాణ :**చింతపల్లి మండలంలోని గోడుకొండ్ల గ్రామంలో గౌడ ,పద్మశాలి ,సంక్షేమానికి ప్రభుత్వం కృషి గౌడ పద్మశాలి కులస్తులకు అండగా ఉంటాము అని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ గౌడ పద్మశాలి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది గొడుకోండ్ల గ్రామంలో రూ.10లక్షలతో నిర్మిస్తున్న గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు. మరియు పద్మశాలి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది అదే గ్రామంలో రూ.5లక్షలతో నిర్మించిన పద్మశాలి మార్కండేయ కమ్యూనిటి హాల్ భవనం ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....గౌడ కులస్తు వారికి పద్మశాలి మార్కండేయ కులానికి కూడా అండగా ఉంటామని ఆయన తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం అని ఆయన తెలిపారు.గీత కార్మికులకు పింఛన్లు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిదే అని ఆయన చెప్పారు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్య సాగర్ రావు,స్థానిక సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, సర్పంచ్ల పోరం అధ్యక్షులు గుర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాల్ వ్యవసాయ



మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోపిడి కిష్టారెడ్డి,ప్రదాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్ రావు,దళిత బంధు జిల్లా సభ్యులు మాస భాస్కర్,బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, బిఆర్ఎస్ పార్టీ బి.సి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్, యస్టి సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్, మైనారిటీ అధ్యక్షులు చాంద్ పాషా,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లోజు జగన్,కాశగోని యాదయ్య,ఉడుత అక్రం యాదవ్,చింతకుంట్ల విజయ్,పూల యాదయ్య,గ్యార పోషయ్య,ఈరటి మల్లేష్,ముద్దం జోగయ్య,నాదిరి శ్రీశైలం,కుంభం శ్రీశైలం గౌడ్, బాదేపల్లి పులిరాజు,బాదేపల్లి నిరంజన్,మాచర్ల శ్రీశైలం,సిమర్ల శ్రీను యాదవ్, అండేకార్ హారి,గడ్డం శేఖర్, బాలాజీ నాయక్, ఈరటి శేఖర్,శ్రీనివాస్,సుమన్ నాయక్,చందర్ నాయక్,ఆంగోతు రవి,రమేష్,గౌడ అధ్యక్షులు గజ్జి కృష్ణ,ప్రదాన కార్యదర్శి బాదేపల్లి లాల్ గౌడ్,ఉపాధ్యక్షులు శ్రవన్,గౌడ సంఘం నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుతో నర్సింహ్మా,తదితరులు పాల్గొన్నారు.

# రవీంద్ర భారతి లో వంతు లఘు చిత్ర తొలి ప్రదర్శన

- దర్శక, నిర్మాత రావుల మోహన్ రెడ్డి




**శుభ తెలంగాణ :**వంతు లఘు చిత్ర ప్రదర్శన కీర్తి రెడ్డి క్రియేషన్ పతాకంపై డాక్టర్ రావుల మోహన్ రెడ్డి దర్శక, నిర్మాతగా మారి తొలి ప్రయత్నం గా నిర్మించిన వంతు లఘు చిత్ర తొలి ప్రదర్శన శనివారం రవీంద్ర భారతి లోని సినీ వారం సందర్భంగా పైడి జయరాజ్ హాల్లో ప్రదర్శించారు. ఈ ప్రదర్శనకు ముఖ్య అతిథిగా టూరిజం పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా హాజరు కాగా సినీ ప్రదర్శన అనంతరం ఆయన మాట్లాడుతూ,సీనియర్ దర్శకులు డాక్టర్ పి సి ఆదిత్య ఏకైక పాత్రలో అద్భుతం నటనతో రక్తి కట్టించారని అన్నారు. దర్శకుడు మోహన్ రెడ్డి వాస్తవ సంఘటన తో స్ఫూర్తిగా తీసుకొని రూపొందించిన వంతు లఘు చిత్ర ద్వారా సమాజానికి సందేశం అందించే ప్రయత్నం ఇది అని ఆయన తెలిపారు.
తల్లిదండ్రులు తమ కడుపు మడ్చు కొని రెక్కలు ముక్కలు చేసుకుని ఆస్తిని కూడా పెట్టి కొడుకులకు పంచితే వృద్ధాప్యంలో అదే కొడుకులు తమ తల్లిదండ్రుల పోషణ కోసం వంతులుగా పంచుకుంటూ పట్టెడన్నం కూడా సరిగ్గా పెట్టకుండా చూపించిన కొడుకుల ప్రవర్తన తీరుని విసిగిపోయిన ఒక తండ్రి తీసుకున్న నిర్ణయమే ఈ కథ రూపం. అద్భుతంగా తెరకు ఎక్కించారని తెలిపారు.ప్రతి ఒక్కరు కంటతడి పెట్టించే విధంగా దర్శకుడు సినిమా చూపించిన తీరు పిసి ఆదిత్య అద్భుత నటనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులుగా చేసిన సినిమా వంతు అని ఆయన అభినందించారు. ఈ చిత్రానికి రచన స్క్రీన్ ప్లే దర్శక పర్యవేక్షణ డాక్టర్ పిసి ఆదిత్య కెమెరామెన్ మహా ముఖేష్, సంగీతం శ్రీ వెంకట్, ఎడిటర్ రాజేందర్ బండారి, పోస్ట్ ప్రొడక్షన్ గోల్డ్ రైన్ స్టూడియో, వ్యవహరించారు.

# నూతన టెక్నాలజీ కి నాంది పలికిన వ్యక్తి రాజీవ్ గాంధీ



**శుభ తెలంగాణ :**రాజీవ్ గాంధీ ఆశయాలను సాధించడం కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని జిల్లా నాయకులు చాడ కోమటిరెడ్డి అన్నారు. గీసుగొండ మండలం కొనైమాకుల గ్రామంలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ రాజకీయాల్లో అనేక సేవలు చేసి గొప్ప పేరు తెచ్చుకున్నారని అన్నారు

# రెండు చోట్లా కేసీఆర్ ఓటమి ఖాయం

- మొదటి పేజి తరువాయి

కేసీఆర్‌లో ఓటమి భయం స్పష్టంగా కనిపించిందన్నారు. 'మధ్యాహ్నం 12.03 గంటలకు బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితా విడుదల అని ప్రచారం చేసుకున్నారు. కానీ ఆ ముహూర్తంలో లిక్కర్ షాపుల డ్రా తీశారు. ఇప్పటికైనా కేసీఆర్ ప్రాధాన్యత ఏంటో తెలంగాణ సమాజం అర్థం చేసుకోవాల'న్నారు. రుణమాఫీ పేరుతో కేసీఆర్ అతి తెలివితేటలు ప్రదర్శించారని, రూ.99,999 వరకు మాత్రమే మాఫీ చేసి రూ.11 వేల కోట్లు మిగుల్చుకున్నారని ఆరోపించారు.

**కేటీఆర్ అమెరికా పర్యటన అందుకే..**

ఓఆర్ఆర్ లీజుతో ఐఆర్బీ నుంచి వచ్చిన సొమ్ముతో పెట్టుబడి పెట్టేందుకు కేటీఆర్ అమెరికా వెళ్లారని రేవంత్ ధ్వజమెత్తారు. ఎన్నికల్లో మందు, పైసలు పంచబోనంటూ మంత్రి కేటీఆర్ చేసిన సవాలును స్వీకరిస్తున్నామన్నారు. 119 మంది కాంగ్రెస్ అభ్యర్థులతో పైసలు, మందు పంచబోమంటూ ఒట్టు వేయిస్తానని, దానికి కేటీఆర్ కూడా సిద్ధమేనా అని ప్రశ్నించారు. సూర్యాపేట సభలో శ్రీకాంతాచారి తల్లిని నిలబెట్టి కేసీఆర్ అవమానించారన్నారు.

**మైనార్టీలకు 12% రిజర్వేషన్ ఏది?**

మైనార్టీలకు 12% రిజర్వేషన్ల హామీని సీఎం కేసీఆర్ అమలుచేయకుండా మోసం చేశారని మాజీ మంత్రి షబ్బీర్ అలీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిక్లరేషన్‌పై షబ్బీర్ అలీ నేతృత్వంలో ఏర్పాటైన సబ్-కమిటీ సోమవారం గాంధీభవన్‌లో సమావేశమైంది. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మాణిక్‌రావ్ ఠాక్రే పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ విలేకరులతో మాట్లాడుతూ మైనార్టీల అభివృద్ధిపై కమిటీకి కొన్ని వినతిపత్రాలు వచ్చాయని, మరోమారు సమావేశమై వాటిపై చర్చిస్తామన్నారు.

**కోయిల ముందే కూసినట్టుంది: భట్టి**

సీఎం కేసీఆర్ రెండుచోట్ల పోటీ చేస్తుండడంతోనే బీఆర్ఎస్ ఓడిపోతుందని అర్థమవుతోందని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసిన తర్వాత తెలంగాణ భవన్‌లో విలేకరులతో మాట్లాడారు. తాను చేసిన పాదయాత్ర విశేషాలు, రాష్ట్రంలోని సమస్యలను ఖర్గేకు వివరించానని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు ఎక్కడ చేజారిపోతారో అనే ఆందోళనలో, ఎన్నికల షెడ్యూల్ విడుదల కాకముందే కేసీఆర్ ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించారని విమర్శించారు. దీన్ని చూస్తే కోయిల ముందే కూసినట్టు ఉందని ఎద్దేవా చేశారు. గజ్వేల్‌లో ఓటమి తప్పదన్న సర్వే ఫలితాల భయంతో కామారెడ్డిలో పోటీ చేయాలని కేసీఆర్ నిర్ణయించుకున్నారని అన్నారు. 50 ఏళ్లలో కాంగ్రెస్ ఏమీ చేయలేదంటూ కేసీఆర్ చేస్తున్న విమర్శలకు 'సెల్ఫీ విత్ కాంగ్రెస్ డెవలప్‌మెంట్' కార్యక్రమం ద్వారా బదులిస్తామని భట్టి తెలిపారు.

**వెంటనే కోడ్ అమలు చేయండి**
**సీఈసీకి టీపీసీసీ లేఖ**

తెలంగాణ రాష్ట్రంలో వెంటనే ఎన్నికల కోడ్‌ను అమలు చేయాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌ను టీపీసీసీ ఎన్నికల కమిషన్ సమన్వయ కమిటీ చైర్మన్ నిరంజన్ కోరారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్ 115 స్థానాల్లోనూ అభ్యర్థులను ప్రకటించి.. ఎన్నికల ప్రచారం కూడా మొదలైందంటూ ప్రకటన చేశారని, మారిన పరిస్థితుల్లో అధికార పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడే అవకాశం ఉందన్నారు. ఈ దృష్ట్యా రాష్ట్రంలో వెంటనే ఎన్నికల కోడ్‌ను అమలు చేయాలన్నారు. ఈమేరకు కేంద్ర ఎన్నికల కమిషన్‌కు సోమవారం లేఖ రాశారు.

## అందరినీ కలుపుకుపోతా ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి....

### కేసీఆర్,కేటీఆర్,హరీష్ రావులకు కృతజ్ఞతలు తెలిపిన బండారి లక్ష్మారెడ్డి..

### బీ ఆర్ ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం అభ్యర్థిగా బండారి లక్ష్మారెడ్డి..



**కాప్రా, ఆగస్టు 21,(శుభ తెలంగాణ)**ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలను కలుపుకొని పోతామని,గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా పార్టీ గెలుపు కోసం కృషి చేస్తా అని ఉప్పల్ నియోజకవర్గం భారాస అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.నమ్మకం తో నాకు ఉప్పల్ బీ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కేసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , హరీష్ రావు లకు కృతజ్ఞతలు తెలిపారు.సోమవారం సాయంత్రం సైనిక్ పూరి లోని పార్టీ కార్యాలయం లో బండారి లక్ష్మారెడ్డి మీడియాతో మాట్లాడారు.కేసిఆర్ ఆదేశాల మేరకు చేరి అంబర్ పేట,బాన్సువాడ, కామారెడ్డి,ఉప్పల్ అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఇంఛార్జి గా పని చేసి పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేశాను.అప్పటి నుండి ఇప్పటి వరకు ఏ బాధ్యత అప్పజెప్పిన పార్టీ కోసం పని చేశాను అని అన్నారు.ప్రజల ఆశీర్వాదంతో ఉప్పల్ నియోజకవర్గంలో లక్ష మెజారిటీ గులాబీ జెండా ఎగరవేస్తా అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చర్లపల్లి లో ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం.




కాప్రా, ఆగస్టు 21, (శుభ తెలంగాణ)ఉత్తరాదిన ప్రముఖ అధికారిక పార్టీ అయిన ఆమ్ ఆద్మీ పార్టీ ఉప్పల్ నియోజక వర్గం చక్రిపురం చర్లపల్లి లో పార్టీ ఆఫీస్ ను ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా డా. సుధాకర్ స్టేట్ కన్వీనర్, రాము గౌడ్ మల్కాజ్ గిరి పార్లమెంటరీ ఇంచార్జి, సాయిలు బోట్ల మేడ్చల్ ఇంచార్జి, మజీద్ హైదరాబాద్ ఇంచార్జ్, డా. ప్రియాంక మార్థినేని ఉప్పల్ ఇంచార్జి పాల్గొనడం జరిగింది. డా.ప్రియాంక మాట్లాడుతూ ఈ సారి ఉప్పల్ నియోజక వర్గం లో ఆమ్ ఆద్మీ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఉప్పల్ నియోజక వర్గ పరిధిలో పార్టీలో పది వార్డ్ లకు ఇంచార్జీలను నియమించడం జరిగింది.

# పక్కదారి పడుతున్న మైనారిటీ లోన్లు....

### స్పష్టం చేసిన జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ..

### తక్షణమే విచారణ జరిపి, అర్హులైన లబ్దిదారులకే ఇవ్వాలని డిమాండ్..

**జవహర్ నగర్, ఆగస్టు21(శుభ తెలంగాణ)**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఉద్దేశాన్ని నీరుగారుస్తూ రాజకీయ పైరవీలతో మైనారిటీ లోన్లు పక్కదారి పడుతున్నాయని జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ స్పష్టం చేసింది. సోమవారం రోజున స్థానిక జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్, బాలాజీనగరులో ముఖ్యుల సమావేశం కార్యదర్శి టి. కాలేషా అధ్యక్షతన జరిగింది. కమిటీ అధ్యక్షుడు ఎం.డి.పాషామియా సభ్యులను ఉద్దేశించి ప్రసంగిస్తూ పేద మైనారిటీలను ఆదుకొనెందుకు మంత్రి హరిష్ రావ్ క్రుషి మేరకు కేసీఆర్ ఆర్థికంగా వెనుకబడిన ముస్లిం మైనారిటీల అభివ్రుద్ధి, వారి సంక్షేమం కొరకు లక్ష రూపాయల పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. దీనిని కొంతమంది స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికార బీఆర్ఎస్ పార్టికి చెందిన నేతలు తమ అనునయులకు లబ్ది చేకూరేలా వ్యవహరించడాన్ని తప్పు పట్టారు. అర్హులైన సామాన్య నిరుపేద మైనారిటీ ముస్లింలకు గాకుండా, అనర్హులకు వర్తింపచేయడం సమంజసం కాదని సూచించారు. తమ రాజకీయ ప్రయోజనాలకు ప్రజా సంక్షేమ పథకాన్ని పక్కదారి పట్టించడం వెనుక పేదలను నిరుపేదలుగా మార్చే కార్యక్రమంగా మారిపోయిందని ప్రజలు అపోహ పడే ప్రమాదం ఉందని గుర్తుచేశారు. వెనుకబడిన ఒకరిద్దరి పేద ముస్లిం కుటుంబికులకు లక్ష రూపాయల సంక్షేమ పథకాన్ని కేటాయించి, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగిన అనర్హులకు ఎక్కువ సంఖ్యలో ఈ పథకాన్ని కేటాయించినట్లుగా జవహర్ నగర్ ముస్లిం ప్రజలలో పలు అనుమానాలు ఉన్నాయని ఎం.డి.పాషామియా గుర్తుచేశారు. ప్రభుత్వం, అధికారులు వెంటనే ప్రజల సందేహాలను ద్రుష్టిలో పెట్టుకొని స్థానిక జవహర్ నగర్ ప్రాంతంలో మైనారిటీ లోన్లపై యుద్ద ప్రాతిపదికన తగిన విచారణ వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేద ముస్లింల మైనారిటీ లోన్లు అర్హులకు చేరేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలను దొడ్డిదారిగుండా అనర్హులకు కేటాయిస్తున్న వారిపై పకడ్బందీగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కేసీఆర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఒకవేళ ఈ సంక్షేమ పథకంలో అవకతవకలు జరిగాయని ఏమాత్రం తెలిసిన స్థానిక జవహర్ నగర్ ముస్లిం ప్రజలను చైతన్య పరిచి, పేద ముస్లింలకు న్యాయం జరిగెందుకు ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ పోరాడుతుందని తెలియజేశారు.ఈపై సమావేశంలో వహీద్, మోఇన్ తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.



# వరంగల్ లో అక్టోబర్ 16న బీఆర్ఎస్ మ్యానిఫెస్టో : కేసీఆర్

తెలంగాణలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. శాసనసభ ఎన్నికలకు సంబంధించి తెలంగాణ భవన్ లో కేసీఆర్ అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. ఈ సమావేశంలో అక్టోబర్ 16 న వరంగల్ లో బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేస్తామని కేసీఆర్ తెలిపారు. ఆ రోజు (అక్టోబర్ 16 ) వరంగల్ లో భారీ ర్యాలీ ఉంటుందని కేసీఆర్ తెలిపారు. ఈ రోజు ( ఆగస్టు 21)న తెలంగాణ భవన్ లో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల మొదటి జాబితా విడుదల చేశారు. తమ పార్టీ అజెండా ప్రగతి అని తెలిపారు. ఈ సారి మ్యానిఫెస్టోలో చాలా సంక్షేమ పథకాలు ఉంటాయన్నారు. అక్టోబర్ 16వ తేదీన 10 లక్షల మందితో వరంగల్ జిల్లా భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. సభ ఏర్పాట్లపై ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య నేతలకు సీఎం కేసీఆర్ సమాచారం ఇచ్చారు. రాష్ట్రంలో అన్ని పార్టీల కంటే ముందే ఇప్పటికే బీఆర్ఎస్ ఎన్నికల సన్నాహాలు మొదలు పెట్టింది. ఈ ప్రచార కార్యక్రమాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్తూ... అక్టోబర్ 16వ తేదీన భారీ బహిరంగ సభ ద్వారా ఎన్నికల ప్రచారాన్ని లాంఛనంగా ప్రారంభిస్తామన్నారు. మలిదశ ఉద్యమం ప్రారంభం నుంచి కేసీఆర్ కు వరంగల్ బాగా అచ్చొచ్చింది. అందుకే ఇక్కడి నుంచే వచ్చే ఎన్నికల కోసం ప్రచార శంఖారావం పూరించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

జన సమీకరణ బహిరంగ సభ నిర్వహణ, ఏర్పాట్లు.. ఇలా అన్నింట్లోనూ వరంగల్ కు ప్రత్యేకత ఉంటుందని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. 150 ఎకరాల్లో బహిరంగ సభ, 200 ఎకరాల్లో పార్కింగ్ ఉండేలా వరంగల్ నగర శివారులోని దేవన్నపేట ప్రాంతాన్ని గుర్తించారు. ఈ మేరకే సభ ఏర్పాట్లు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ అక్టోబర్ తొలి వారంలో వస్తుందని అంచనా వేస్తున్నారు.

ఇప్పటి వరకు వరంగల్ లో బీఆర్ఎస్ నిర్వహించిన సభలు

2001 జూన్ 21వ తేదీ కాకతీయ డిగ్రీ కాలేజీ మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు.

2003 ఏప్రిల్ 26వ తేదీన సిద్దిపేట నుంచి వరంగల్ వరకు 100 కిలోమీటర్ల సైకిల్ ర్యాలీ తీశారు.

2003 ఏప్రిల్ 27వ తేదీన వరంగల్ జైత్రయాత్ర పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించారు

2005 జులై 17వ తేదీన వరంగల్ లో భారీ బహిరంగ సభ జరిగింది..

2007 ఏప్రిల్ 27వ తేదీన తెలంగాణ విశ్వరూప మహాసభ పేరుతో టీఆర్ఎస్‌లో ఆరో వార్షికోత్సవం నిర్వహించారు.

2009 నవంబర్ 23వ తేదీన కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల జేఏసీ బహిరంగ సభ

2010 డిసెంబర్ 16వ తేదీన తెలంగాణ మహా గర్జన బహిరంగ సభ



2017 ఏప్రిల్ 27వ తేదీన నగరంలోని ప్రకాశ్ రెడ్డి పేటలో పది లక్షల మందితో ప్రగతి నివేదన సభ

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com